**బర్త్‌డే పార్టీలో దారుణం..**

స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుక తీవ్ర విషాదానికి దారితీసింది. కేవలం యాభై రూపాయల కోసం మొదలైన చిన్నపాటి గొడవ చిలికి చిలికి గాలివానగా మారి ఒకరి ప్రాణాన్ని బలిగొంది. ఈ దారుణ ఘటన గుజరాత్‌లోని సూరత్ నగరంలో చోటుచేసుకుంది. ఈ దాడిలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.


# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శనివారం | 20-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:188 | పేజీలు: 4 | వెల: రూ.1/-






## నాపై కుట్ర జరుగుతోంది

- విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాల ఖండన
- తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని స్పష్టీకరణ




## దసరాకు 7754 స్పెషల్ బస్సులు

- సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు స్పెషల్ సర్వీసులు
- 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం




## రష్యాను వణికించిన భారీ భూకంపం

- రష్యా తూర్పు ప్రాంతంలోని కమ్చట్కాలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.8గా నమోదైన తీవ్రత
- తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రం




## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు భారీ షాక్

- హసీనా జాతీయ గుర్తింపు కార్డును లాక్ చేసినట్లు అధికారిక ప్రకటన
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయలేని పరిస్థితి
- హసీనాతో పాటు కుటుంబ సభ్యుల ఐడీలను కూడా బ్లాక్ చేసినట్లు కథనాలు
- తీవ్రమైన ఆరోపణలపై విచారణ ఎదుర్కొంటూ భారత్‌లో ఉంటున్న హసీనా

# గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవం

### వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

- టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ
- వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి
- అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు చేస్తున్నామన్న మంత్రి అశ్విని వైష్ణవ్
- ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్19,(నిజం చెపుతాం)**
దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు.గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు.అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు.



## తెలంగాణలో 12,452 పోలీసు ఉద్యోగాల భర్తీకి కసరత్తు

- నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త
- పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు
- మొత్తం 12,452 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తింపు
- అత్యధికంగా సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 8,442
- ప్రభుత్వానికి ఖాళీల వివరాలు సమర్పించిన పోలీస్ శాఖ

**హైదరాబాద్,సెప్టెంబర్19,(నిజం చెపుతాం)**
తెలంగాణలోని నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పోలీస్ శాఖలో భారీ సంఖ్యలో ఖాళీలను భర్తీ చేసేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో కలిపి మొత్తం 12,452 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు పోలీస్ శాఖ తమ విభాగంలోని ఖాళీల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.పోలీస్ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖకు అందించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలో ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాల్సిన పోస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో అత్యధికంగా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో 8,442 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఆ తర్వాతి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్ పోస్టులు 3,271 ఉన్నాయి. ఈ రెండు కేటగిరీలలోనే దాదాపు 11 వేలకు పైగా ఖాళీలు ఉండటంతో, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు ఇది గొప్ప అవకాశంగా మారనుంది.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ లో భారీ వర్షాలు
- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి పొన్నం టెలికాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్19,(నిజం చెపుతాం)**
హైదరాబాద్ లో కురుస్తున్న వర్షాలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాలు తీసుకుంటున్న చర్యలపై జీహెచ్ఎంసీ ,హైడ్రా,పోలీస్, ట్రాఫిక్,... మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

- కేసీఆర్ ను ట్రంప్ తో పోల్చిన రేవంత్
- ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరిక
- ప్రజలు కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపారని వ్యాఖ్య



**హైదరాబాద్,సెప్టెంబర్19, (నిజం చెపుతాం)**
తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు.

## ప్రయాణికులపై పెను భారం మోపడం దుర్మార్గం

- పండగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపుపై హరీశ్ రావు తీవ్ర విమర్శ
- ప్రత్యేక బస్సుల పేరుతో 50 శాతం అదనపు వసూళ్లు సరికాదన్న హరీశ్



**హైదరాబాద్,సెప్టెంబర్19, (నిజం చెపుతాం)**
తెలంగాణలో పండుగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటని ఆయన అన్నారు.పండుగలు వస్తే ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రత్యేక సర్వీసుల పేరుతో పల్లె వెలుగుతో సహా అన్ని బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం ప్రయాణికులపై పెనుభారం మోపడమేనని ఆయన అన్నారు. ఈ చర్యతో ప్రజల పండుగ సంతోషాన్ని ప్రభుత్వం దూరం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజాపీడనే అని పేర్కొన్నారు.అదనంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయకుండా రోజూ తిరిగే బస్సులకే 'పండుగ స్పెషల్' అని బోర్డులు తగిలించి ప్రజలను దోచుకోవడం దారుణమని హరీశ్ రావు ఆరోపించారు. పండుగ వేళ ప్రజలకు సంతోషం లేకుండా చేయడమేనా ప్రజా పాలన అంటే అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

## రాహుల్ ప్రెస్‌మీట్‌తో తలనొప్పి..

- ఓ సామాన్యుడికి ఫోన్ కాల్స్ మోత



**న్యూఢిల్లీ,సెప్టెంబర్19,(నిజం చెపుతాం)**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ మీడియా సమావేశం, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక సామాన్య వ్యక్తికి తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. 'ఓట్ల చోరీ' వ్యవహారంపై ఆయన మాట్లాడుతూ, పొరపాటున ఒక వ్యక్తి ఫోన్ నంబర్‌ను బహిరంగంగా చెప్పేశారు. దీంతో ఆ వ్యక్తికి నిమిషానికో ఫోన్ కాల్ వస్తూ జీవితం నరకంగా మారింది.

## భారత్ మాకు అత్యవసర భాగస్వామి



**సెప్టెంబర్19,(నిజం చెపుతాం)**
ప్రపంచ భద్రత విషయంలో భారత్ తమకు అత్యంత కీలకమైన, అత్యవసరమైన భాగస్వామి అని అమెరికా స్పష్టం చేసింది. చైనా వ్యవహారాలపై ఏర్పాటైన అమెరికా ప్రతినిధుల సభ సెలెక్ట్ కమిటీ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. చైనా దురాక్రమణను నేరుగా ఎదుర్కొన్న దేశంగా భారత్ పాత్ర ఎంతో ముఖ్యమని నొక్కి చెప్పింది.అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రాతో, చైనాపై ఏర్పాటైన కమిటీ అధిపతి జాన్ ములెనార్ ఇటీవల సమావేశమయ్యారు.

# నాపై కుట్ర జరుగుతోంది..

**ఆ ప్రచారాన్ని నమ్మొద్దు: రాజగోపాల్ రెడ్డి**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలను తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఏపీలోని గుంటూరులో ఒక సామాజిక కార్యక్రమానికి హాజరైన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఏపీ పర్యటనకు వచ్చినప్పటి నుంచి తనపై రాజకీయంగా తప్పుడు ప్రచారం మొదలుపెట్టారని ఆయన మండిపడ్డారు. "నేను నిన్ననే మీడియా ముందు స్పష్టత ఇచ్చాను. అయినా కొంతమంది కావాలనే నా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మవద్దు. నేను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదు" అని రాజగోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు

# బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు..

బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,754 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసులు సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండగ ఉండటంతో సెప్టెంబర్ 27 నుంచే ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులను సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు కేపీహెచ్‌బీ, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ వంటి రద్దీ ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు కూడా ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు.

# రష్యాను వణికించిన భారీ భూకంపం.. సునామీ హెచ్చరిక

రష్యా తూర్పు తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పాన్ని శుక్రవారం తెల్లవారుజామున భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదవడంతో అధికారులు వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ భూకంప కేంద్రం కమ్చట్కా రాజధాని పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్స్కీ నగరానికి తూర్పున 128 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో కేవలం 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) వెల్లడించింది. భూకంప తీవ్రతకు ఇళ్లలోని ఫర్నిచర్, ఇతర వస్తువులు తీవ్రంగా కంపించాయి. వీధుల్లో ఆపి ఉంచిన కార్లు సైతం అటూ ఇటూ ఊగిపోయాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు భారీ షాక్..

బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనాపై ఆ దేశ ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమె ఓటు వేయకుండా నిలువరిస్తూ, ఆమె జాతీయ గుర్తింపు కార్డు(ఎన్ఐడీ)ను లాక్ చేసినట్లు ప్రకటించింది. ఢాకాలోని నిర్బచన్ భవన్‌లో ఎన్నికల సంఘం కార్యదర్శి అక్తర్ అహ్మద్ ఈ విషయాన్ని మీడియాకు అధికారికంగా వెల్లడించారు. "విదేశాల్లో తలదాచుకుంటున్న వారు ఓటు వేయాలంటే వారి ఎన్ఐడీ కార్డు యాక్టివ్‌గా ఉండాలి. షేక్ హసీనా ఎన్ఐడీ లాక్ చేయబడింది. కాబట్టి ఆమె ఓటు వేయలేరు" అని ఆయన స్పష్టం చేశారు. కేవలం హసీనా మాత్రమే కాకుండా, ఆమె కుటుంబ సభ్యుల ఐడీ కార్డులను కూడా స్తంభింపజేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. హసీనా సోదరి షేక్ రెహానా, కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్, కుమార్తె సైమా వాజెద్ పుతుల్‌తో పాటు ఇతర దగ్గరి బంధువుల ఐడీలను కూడా బ్లాక్ చేసినట్లు సమాచారం.

# యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ వారు ఉచిత బ్యాగులు నోట్ పుస్తకాలు పంపిణీ

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం లింగగిరి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు 12000 రూపాయలు విలువ గల బ్యాగులు నోటు పుస్తకాలు కంపాస్ బాక్సులును మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ చేతుల మీదుగా ఉచిత బ్యాగులు బుక్స్ కం బాక్సులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ పరిసేవ సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అద్భుతం అని వారిని అభినందిస్తూ విద్యార్థులు వారి సేవలో వినియోగించుకుని చదువులో బాగా రాణించాలని మంచి పనులుగా తయారు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కొప్పుల బ్రహ్మారెడ్డి ఉపాధ్యాయులు శివకుమార్ సిఆర్పిలు రమేష్ బ్రహ్మం మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు

**- కమిటి ఆర్గనైజింగ్ చైర్మన్ గా గుండు ముత్తయ్య గౌడ్.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో గత 20 సంవత్సరాలుగా గ్రామ బొడ్రాయి సెంటర్ లో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా 2025 సెప్టెంబర్ శుక్రవారం రోజున నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సా కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు ముత్తయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులు బబ్బూరి సురేష్ గౌడ్,ముద్దసాని ఉపేందర్,నోముల నర్సింహ యాదవ్,ముఖ్య సలహా దారులు గుండు మనీష్ గౌడ్,గౌరవ సలహాదారులు కళ్లెం కృష్ణ గౌడ్,శెట్టి గోపాల్ యాదవ్,కోట ఆంజనేయులు,చందాదారుల కమిటి చైర్మన్ %ఁ% వైస్ చైర్మన్ గా రాసాల నర్సింహ యాదవ్,జక్కుల చంద్రయ్య యాదవ్,కమిటి అధ్యక్షులుగా బబ్బూరి సుమన్ గౌడ్ (డుమ్ము),ప్రధాన కార్యదర్శి నీల ఆంజనేయులు గౌడ్,కోశాధికారి గుండు రవి గౌడ్,ఉపాధ్యాక్షులు కోట చంద్రశేఖర్ (సీఎం),కళ్లెం సాగర్ గౌడ్,కోల సందీప్ (బన్నీ),చుక్కల రామారావు యాదవ్, కోట లక్ష్మయ్య,సహాయ కార్యదర్శులుబబ్బూరి పెద్ద సుమన్ గౌడ్,పబ్బాల చిన్న వంశరాజ్,కంచన పల్లి రమేష్ గౌడ్,కోట నరేష్, కోట చిన్న స్వామి,ప్రచార కార్యదర్శిస్వర్గం శివ,బబ్బూరి దినేష్ గౌడ్,పబ్బాల సంజీవ వంశరాజ్,ఆర్గనైజింగ్ కమిటి సభ్యులుగా కోట ఉప్పలస్వామి,నోముల భాను యాదవ్,బబ్బూరి మురళి గౌడ్,కమిటి



సభ్యుల నిధి సేకరణ (డబ్బుల సేకరణ) కమిటి చైర్మన్ గా మాటూరి శంకర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కంటి సభ్యులు మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం మమ్మల్ని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, నూతన ఉత్సవ కమిటీ సభ్యులు చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటూ, దుర్గామాతను ప్రతిష్టించి దసరా మరుసటి రోజు నిమజ్జనం అయ్యేంతవరకు ఉత్సవ కమిటీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇబ్బందులు లేకుండా చూసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నూతన కమిటీని పూల దండలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# మాలల రణభేరి మహా సభను జయప్రదం చేయండి

**- వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)నేడు వనపర్తి అంబేద్కర్ చౌక్ లో మాల మానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అధ్యర్యంలో మాలల రణభేరి మహాసభ కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్లను సరిచేయాలని అంతవరకు ఎలాంటి ఉద్యోగా నియమకాలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్టీసీ ఉద్యోగాలలో 1747 పోస్టులలో ఎస్సీలకు 118 పోస్టులు కేటాయించింది. అందులో మాదిగలకు 90 పోస్టులు కేటాయించి మాలలకు కేవలం 28 పోస్టులు మాత్రమే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. ఇలా రోస్టర్ పాయింట్లలో 16 రోస్టర్ పాయింట్ కేటాయించకుండా 22వ రోస్టర్ పాయింట్ కేటించడం వలన వేల సంఖ్యలో మాలలు ఉద్యోగాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాల సమాజాన్ని కోరారు. నవంబర్ 2న హైదరాబాదులో జరిగే మాలల రణభేరి సభకు మాలలు వేలాదిగా తరలివచ్చి హైదరాబాదులో దిగ్బంధం చేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని,నష్టాన్ని ప్రభుత్వానికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర యుజన అధ్యక్షుడు వి. సుధాకర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి. రమేష్ కుమార్, వనపర్తి మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి రవి, వనపర్తి మండల అధ్యక్షుడు విజయ్, రమేష్,నాగరాజు, శివ, బీజ్జా వెంకటేష్, చిన్న దాస్, పెద్ద దాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై ఎస్పీ రావుల గిరిధర్ కు పిర్యాదు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) గ్రూప్ - 1 అభ్యర్థులపై నిందలు మోపి వారి జీవితాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై శుక్రవారం వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ గారికి ఫిర్యాదు చేశారు.రాష్ట్రంలోని 570 మంది గ్రూప్ - 1 అభ్యర్థులు సంబంధిత అధికారులకు రూ.3 నుంచి 5 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని నిరాదార ఆరోపణలు చేసి ర్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో, కుటుంబాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిద్రాహారాలు మాని రేయింబవళ్లు కష్టపడి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని వారన్నారు.రాజకీయ లబ్ధికోసం ఎలాంటి దారుణాల కైనా ఒడిగట్టె ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని వారు పేర్కొన్నారు.ఈ




సందర్భంగా వారు కేటీఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, శరవంద, ఎల్ఐసి కృష్ణ, యాదగిరి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టియుఎఫ్ఐడిసి నిధులతో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు



రామగుండం సెప్టెంబర్ 19 (నిజం న్యూస్) టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ.1.25 కోట్లతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను



రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు.రమేష్ నగర్,తిలక్ నగర్,ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా,సింగరేణి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. నగరంలో 25 ముఖ్య కూడళ్లలో ఈ హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.

# రెండు లేదా మూడు రోజుల్లో ప్రభుత్వమే అధికారికంగా లాభాల వాటా ప్రకటిస్తుంది..జనక్ ప్రసాద్

రామగుండం సెప్టెంబర్ 19,( నిజం న్యూస్) సింగరేణి సంస్థకిలాభాల వాటా శాతం ప్రకటన,పంపిణీ విషయంపై కొంత ఆందోళన వ్యక్తమవుతోందని,ఈ పరిస్థితిని వాడుకొని కొన్ని ప్రభుత్వ వ్యతిరేక సంఘాలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.కార్మికులు ఎలాంటి అపోహలు, ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని,ఈ విషయాన్ని ఇప్పటికే సీఎండీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని,2-3 రోజుల్లో..ప్రభుత్వమే అధికారిక ప్రకటన చేయనుందనికార్మికులు నిశ్చింతగా ఉండాలని,జనక్ ప్రసాద్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

# గిరిజన సంక్షేమ శాఖ లోని విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలీ..

**- హాస్టల్ వర్కర్స్ యొక్క జీతాలను పెంచాలని గత వారం రోజుల నుంచి సమ్మె..**
**- దీని ద్వారా హాస్టల్ విద్యార్థినీ విద్యార్థులు వంట వండుకునే పరిస్థితి..**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 19: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్టీ ఎస్ఎంహెచ్ హాస్టల్ విద్యార్థులతో హాస్టల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గర్ల్స్ మరియు బాయ్స్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ వారికి జీతాలు పెంచాలని గత వారం రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుంది. దీని ద్వారా హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులే వంట వండుకునే పరిస్థితి ఏర్పడింది.




తక్షణమే సమ్మె చేస్తున్నటువంటి వర్కర్స్ అవుట్ సోర్సింగ్ కార్మికుల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించి వారిని విధుల్లోకి వచ్చేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల హాస్టల్లోని విద్యార్థిని విద్యార్థులతో అందరితో కలిసి ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

# ఇసుక క్వారీ రద్దు చేయాలి..

**- వేర్వేరు పార్టీ నాయకులు ఎలుకటి రాజయ్య మాదిగ, మారపెల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 19: భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం చలివాగులోని ఇసుక క్వారీని రద్దు చేసి సహజ వనరులను కాపాడాలని ఎమ్మార్పీఎస్ - టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ లు కోరారు. ఈ సందర్భంగా వారు చలివాగులోని ఇసుక క్వారీని శుక్రవారం సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా జరుగుతుందని, ఒక ట్రిప్పుకు పర్మిట్ తీసుకుని అనేక ట్రిప్పులు ఇసుక రాత్రి అనక పగలు అనక తరలిస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని,ఇసుకను విచ్చలవిడిగా డంపులు చేస్తూ లారీల ద్వారా పట్టణాలకు తరలిస్తున్నారని అన్నారు.ఈ దందా చేస్తున్న అధికారపార్టీ, మరియు ప్రతిపక్ష పార్టీల నాయకులు మండల ఉన్నత అధికారులపై ఒత్తిడి చేసి పర్మిట్లు ను మరియు పట్టుబడిన వాహనాలను విడిపించుకుంటున్నారని, చిట్యాల మరియు రేగొండ మండలాలకు సంబంధించిన ట్రాక్టర్లు అధిక సంఖ్యలో డంపులు చేస్తూ ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారు. కంచె చేను మేస్తే కాపాడేవారు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్లు అధిక వేగంతో, ఇష్టరీతిన నడుపుతుండటం మూలంగా దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ దందా ఈవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో సాగు, తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందని, ఇకనైనా అధికారులు స్పందించి టేకుమట్ల ఇసుక క్వారిని రద్దు చేసి టేకుమట్ల ప్రాంత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మాత్రమే పర్మిట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# టీబీజీకేఎస్ నాయకుల అరెస్టును ఖండించిన,బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి

రామగుండం సెప్టెంబర్ 19, (నిజం న్యూస్) సింగరేణి కార్మికులకు లాభాల వాటా,బోనస్ ప్రకటించాలని హైదరాబాద్ లోని సి అండ్ ఎండికి వినతి పత్రం ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపునిచ్చిన నేపథ్యంలో.. గోదావరిఖని టిబిజికేఎస్ నాయకులను అరెస్ట్ చేసిన విషయం తెలుసుకొని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో టీబిజికేఎస్ నాయకులను కలుసుకొని తన మద్దతు తెలియజేశారు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్మిక నేత కౌశిక హరి.అనంతరం ఆయన మాట్లాడుతూ... కేవలం సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలపై ఇచ్చిన హామీలపై వినతి పత్రం ఇవ్వడానికి పోతుంటేనే భయపడి అరెస్టులు చేయించే ఈ ప్రభుత్వం ఇంకా ప్రజలకు ఏం న్యాయం చేస్తుంది రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తుంది ఇంకా ఎన్నాళ్లు మనుగడ సాధిస్తుంది అని వారు ఎద్దేవా చేసారు. ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తున్నా చేతగాని ప్రభుత్వానికి ప్రజలు తగిన



బుద్ధి చెబుతారని అన్నారు. అరెస్ట్ అయిన నాయకులు మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య,వడ్డేపల్లి శంకర్,చేలుపురి సతీష్,పొలాడి శ్రీనివాస్ లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి పరామర్శించారు

# ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం సెప్టెంబర్ 19,( నిజం న్యూస్) విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.పెద్దపల్లి జిల్లాలో.. ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని,ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు,అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..ఇంటర్ విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా,లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని



అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని,ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు,అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో.. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,టీజీ డబ్ల్యూఐ డిసి ఈ ఈ అశోక్ కుమార్,పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నగర్ లే-అవుట్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





రామగుండం సెప్టెంబర్ 19, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ దుర్గా నగర్ లే-అవుట్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా..కాలనీ వాసుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం,ట్రాఫిక్ సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం,కాలనీ అంతటా ఆడియో సిస్టమ్ అమర్చడం మరియు స్థానిక ప్రజలకు అవసరమైన సమావేశాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మండపం నిర్మాణం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల భద్రత,సౌకర్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రతి కాలనీలో ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రావాలి. మీ సూచనలు,అవసరాలు ఎప్పటికప్పుడు తీర్చడమే నా బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాలినీ కమిటీ సభ్యులు,మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేని అభినందించారు.అభివృద్ధి,భద్రత, సౌకర్యాల కలయికతో దుర్గా నగర్ లే-అవుట్ కాలనీ మరింత ఆధునికంగా తీర్చిదిద్దబడనుంది.

# విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరిస్తే ఉద్యమిస్తాం

**- ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి**
**- ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

కాకినాడ,సెప్టెంబర్,19 (నిజం ప్రతినిధి): విద్యారంగ సమస్యలను పరిష్కరించలని ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టాచ్యూ వద్ద విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది.ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ కాకినాడ జిల్లా కన్వీనర్ ముమ్మిడి సతీష్ బాబు హాజరయ్యారు. సతీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని, విద్యార్థుల ఉద్యమాన్ని ఈ ప్రభుత్వం తట్టుకోలేదని ఆయన హెచ్చరించారు. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని, ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలకు నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ




భృతిని తక్షణమే మంజూరు చేయాలని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకంలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించాలని, కార్పొరేటు, ప్రైవేటు కాలేజీలలో అధిక ఫీజులు బస్సులను నియంత్రించాలని, అధిక ఫీజు వసూలు పై జిల్లా డీఈవో అధికారి తనిఖీలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్మెంట్ తక్షణమే విడుదల చేయాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బన్నీ, సురేష్, రాజేష్, శ్రీనివాస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయం వద్ద వికసించిన అత్యంత అరుదైన బ్రహ్మకమలం





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 19(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలో అత్యంత అరుదైన బ్రహ్మ కమలం వికసించింది. ప్రముఖ కవి, రచయిత, లీడ్ లైబ్రరీ వ్యవస్థాప కుడు కాసుల రవి కుమార్ లైబ్రరీ ఎదుట ఐదేళ్ల క్రితం నాటిన మొక్క గురువారం రాత్రి పూసి వికసించగా స్థానికులు ఆసక్తిగా వీక్షించారు. ఈ పువ్వు అరుదుగా కనిపించడంతో శుభసూచకంగా భావిస్తారు. ప్రత్యేకంగా రాత్రివేళ మాత్రమే కనిపించే ఈ పువ్వు ప్రజలను విశేషంగా ఆకర్షించింది. వివిధ మొక్కలను ఎంతో ఇష్టంగా పెంచుతున్న లీడ్ లైబ్రరీ ప్రధాన నిర్వాహకురాలు కాసుల శోభారాణి మాట్లాడుతూ ఐదేళ్ల నిరీక్షణ అనంతరం బ్రహ్మ కమలం పువ్వు వికసించడం పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. లీడ్ గ్రంథాలయం ప్రాంగణంలో నాటిన ఈ మొక్కకు ఇప్పుడు మూడు పువ్వులు ఒకేసారి వికసించాయని అన్నారు. ఇది చాలా అరుదుగా రాత్రిపూట మాత్రమే వికసిస్తుందని మరియు దాని పువ్వులు తెల్లవారకముందే వాడిపోతాయని అన్నారు . ఈ సందర్భంగా పలువురు బ్రహ్మ కమలం పుష్పాన్ని సందర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఈనెల 22 నుండి శ్రీపీఠంలో మహాశక్తి యాగం 2025

**- 1000 కోట్ల కుంకుమ లక్ష్యం**
**- ఇప్పటికే 35 వేలకు పైగా భక్తుల రిజిస్ట్రేషన్**
**- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు సిద్ధమని పరిపూర్ణానంద స్వామి వెల్లడి**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో(రామరాజ) సెప్టెంబర్ 19 :-ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు కాకినాడ శ్రీపీఠంలో మహా శక్తియాగం బి 2025 అనే మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి 1000 కోట్ల కుంకుమార్చన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు శ్రీపీఠం పరిపూర్ణానంద స్వామి శుక్రవారం వెల్లడించారు. శ్రీపీఠంలో ఏర్పాటు చేసి మహాశక్తి యాగం గురించి దాని ఏర్పాట్లు గురించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ ఇది వరుసగా మూడవ మహాశక్తి యాగమని ఈ యాగంలో 100 కోట్ల కుంకుమార్చన పూర్తి చేయడంతో మొత్తం ఈ మూడింటితో కలిపి 300 కోట్ల కుంకుమార్చనను పూర్తి చేయనున్నామన్నారు. తాము వెయ్యి కోట్ల కుంకుమార్చన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 11 రోజులు పాటు నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో సుమారుగా నాలుగు లక్షల మంది వరకు భక్తులు వస్తారని వారి కోసం వెయ్యి మంది తమ సిబ్బంది రాత్రి పగలు అనక కష్టపడి పనిచేసి భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిమగ్నమై ఉంటారన్నారు. ఈ నవరాత్రుల్లో భాగంగా ఉదయం 6 గంటలకు మొలకెత్తిన అంకురాలతో అమ్మవారి అర్చన చేస్తామని 10 గంటలకు కుంకుమార్చన సాయంత్రం 5 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు దర్శనం భక్తులు కల్పిస్తామన్నారు.



అన్న ప్రసాదం నిమిత్తం సుమారు 70 కౌంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీరందరికీ అవసర నిమిత్తం తాగునీరు, మరుగుదొడ్లు, వసతి వంటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఐశ్వర్య రక్ష అనే రాగి కంకణాన్ని అందిస్తామని చెప్పారు. రోజుకు సుమారు 40వేల మంది హాజరయ్యే ఈ కార్యక్రమాల ఏర్పాటను తమ శ్రీపీఠం సిబ్బంది ఏవిధంగా అందిస్తున్నారో తెలుసుకునే నిమిత్తం సుమారు రెండు రాష్ట్రాల నుంచి పలువురు వస్తున్నారని పరిపూర్ణానంద స్వామి తెలిపారు. దాతలు అన్నప్రసాదానికి బియ్యము, కుంకుమార్చనకు కుంకుమ, హోమములకు ఆవు నెయ్యిని సమర్పించాలని పరిపూర్ణానంద కోరారు.

# వెంకట్రాం కుమారుడిని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారులు

**- కుటుంబానికి ఓదార్పు చెప్పిన ఏ7 న్యూస్ రిపోర్టర్ జన్ను శ్రీనివాస్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 19(నిజం న్యూస్)రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వెంకట్రాం కు ఘన నివాళులు అర్పిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నర్సంపేట కన్వీనర్ కొర్ర గవర్ సింగ్ నాయక్ గాఢ సంతాపం తెలిపారు. "నా తోటి మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరం. పంచాయతీ కార్యదర్శి వృత్తిలో ఆయన ఎంతో మందికి మేలు చేసిన వ్యక్తి. అందరితో సౌమ్యంగా కలిసిపోయే స్వభావం ఆయనది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ కార్తీక్ నాయక్,



తిరుపతి నాయక్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ఓదార్పు కల్పించారు.అదేవిధంగా %ూ%7 న్యూస్ రిపోర్టర్ జన్ను శ్రీనివాస్ కూడా వెంకట్రాం కుమారుడిని పరామర్శించారు.

# కలెక్టర్ గారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) మిక్కిలినేని మను చౌదరీ, ఐ.ఎ.ఎస్ ను మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నేహ్రునగర్ కాలనీకీ ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టి ఎస్ ఐ ఐ సి కీ సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని %చీఖీజ% వారు వదిలినటు వంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టి ఎస్ ఐ ఐ సి మౌలాలి ఐల వారికీ ప్రభుత్వం వారు అప్పగించాడము జరిగింది అని ఆయన అన్నారు. ఇట్టి



నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఎన్ ఎఫ్ సి అనుకోని కడుతున్న ప్రవారీ గోడను ఆపాలని కోరారు ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు, దుర్గయ్య, నాగారం చంద్ర శేఖర్ రాపోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన ఉప్పల్ పారిశుద్ధ్యం

**- రామంతాపూర్ నుండి నాగోల్ వెళ్లే మార్గం లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం**
**- గత మూడు నెలలు గా రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరు**
**- పట్టించుకోవాల్సిన పారిశుద్ధ్య అధికారులు కూడా నామ మాత్రపు పనులు**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) ఉప్పల్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు నామ మాత్రంగా జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్లపై చెత్తాచెదారం రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుంది. ఉప్పల్ మున్సిపాలిటీ ముందంజలో ఉందని ప్రగల్బాలు పలికే అధికారులు ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారు. రామంతాపూర్ నుండి నాగోల్ వెళ్లే మార్గం లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. రోడ్లపై చెత్తాచెదారంతో నిండి రోడ్డు పై నే మురుగు నీరు ఉండగా ఆయా ప్రాంతాల ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మురుకి నీరు పారుదల సరిగ్గా లేక,పట్టించుకోవాల్సిన పారిశుద్ధ్య అధికారులు కూడా నామ మాత్రపు పనులు చేపడుతూ మమ అనిపిస్తున్నారు అందుకు నిదర్శనమే రామంతాపూర్ టూ నాగోల్ ప్రధాన కుడలిగా ఉన్న డ్రైనేజీ పారుదల పరిస్థితి. నెలలు గడుస్తున్న మురుగు నీరు కి మోక్ష లేకుండాపోయింది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు ముక్కు మూసుకుని మురికి నీళ్లలోనే రోడ్డు దాటాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. అటుగా నిత్యం వేల కొద్ది వాహనాలు రాకపోకలు సాగించే ప్రజలు అధికంగా ఉండటంతో ఆ ప్రాంత వాసులు రోగాలు బారిన పడే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక వర్షం కురిస్తే అక్కడ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చర్యలు కాకుండా కాస్త ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పై శాశ్వత పరిష్కార మార్గాల దిశగా అధికారులు పనిచేసి డ్రైనేజీ పారుదల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రజలు అధికారులును కోరుకుంటున్నారు

# దసరా పండగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో పోలీస్ కమిషనర్ వెల్లడి. దసర పండుగ సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను. ఉదయం వేళ రద్దీ పేపర్లు,ఖాళీ సంచులు పూల మొక్కలు,హర్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై "నిఘా" పెట్టండి. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెత కటం,రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారంఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు,వృద్ధులు "అపరిచితులు" సమా చారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటి లో ఉంచ కపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిది. కాలనీల వారిగా "గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి. పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోగలరు. మీరు బయటకు వెళ్తున్న సంగతి వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. ప్రయాణం పూర్తయ్యాక,ఇంటికి వచ్చిన తరువాత మాత్రమే ఫోటోలు,సమాచారం షేర్ చేసుకోండి. విధ్యుత్, గ్యాస్ లైన్,ఫ్రిజ్ మొ॥ వాటిని సరిగ్గా ఆఫ్ చేయండి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి.

# మాణిక్ భవన్ పాఠశాల అభివృద్ధికికృషిచేస్తా అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం):- నిజామాబాద్,జిల్లా లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తెరల శ్రీధర్ గుప్తా మాణిక్ భవన్ పాఠశాలలో నిర్వహించిన పుస్తకాల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాయ్ హెూటళ్ స్థాయి నుండి దేశప్రధానిగా ఎదిగి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మోదీని భావి తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆడబిడ్డ పుట్టిననాటి నుండి విద్య,వైద్యం,పెళ్లి చేసుకునేవరకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అందులో భాగంగా బేటీ బచావో బేటీ పడవో,సుకన్య సమృద్ధి యోజన,పోషణ మహా వంటి పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. అగ్రవర్ణ పేద విద్యార్థుల కోసం ఈ డబ్లు ఎస్ రిజర్వేషన్ 10 శాతం తీసుకొచ్చి విద్య, ఉపాధిలో అవకాశాలు కల్పించడం చరిత్రత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ పేద కుటుంబాలు అన్ని బిజెపి ప్రభుత్వానికి రుణపడి ఉన్నారని తెలిపారు. మాణిక్ భవన్ పాఠశాలను రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తాని అన్నారు. విద్యార్థులకు మౌలిక సౌకర్యాలతో పాటు అన్ని వసతుల ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. వినయం,విధేయత, విద్యకు మారుపేరుగా ప్రఖ్యాతలు కలిగిన మాణిక్ భవన్ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 800 నోట్ పుస్తకాలు,పెన్నులను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు. ధన్ పాల్ శ్రీనివాస్,మాణిక్ భవన్ పాఠశాల అధ్యక్షులు. ఇంగు శివ ప్రసాద్,పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్,క్యాషియర్ గాలి నాగరాజు,ఆర్య వైశ్య సంఘ సభ్యులు మాణిక్ భవన్ పాఠశాల సిబ్బంది,విద్యార్థుల పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న లాంటి రాజకీయ వ్యభిచారి నీ నమ్మిఎస్సీ ఎస్ టి బీసీ బిడ్డలు మోసపోవద్దు

**- నవభారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ బాలస్వామి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) పూటకు ఒక రంగు మారుస్తూ సంవత్సరానికి ఒక పార్టీ మారుతూ తన స్వప్రయోజనం కోసం తప్ప ఎలాంటి ప్రజా ప్రయోజనాన్ని ఆలోచించని వ్యక్తి తీన్మార్ మల్లన్న అలాంటి వ్యక్తి నీ నమ్మి తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డలు మోసపోవద్దు తీన్మార్ మల్లన్న అనేటువంటి వ్యక్తి ఒక రాజకీయ వ్యభిచారి, తన రాజకీయ ఎదుగుదల తప్ప ఆయనకు ఈ సమాజం పైన ఎలాంటి ప్రేమ లేదు మొదట టిఆర్ఎస్ తర్వాత టీ జె ఎస్ తర్వాత కాంగ్రెస్ తర్వాత తెలంగాణ పునర్నిర్మాణ పార్టీ తర్వాత బిజెపి అటు తర్వాత మళ్లీ కాంగ్రెస్ తరపు నుండి ఎమ్మెల్సీ ఇలా పూటకు ఒక పార్టీ మారుతూ రంగులు మార్చే ఊసరవెల్లి తీన్మార్ మల్లన్న. వరంగల్ నల్గొండ ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా ఉన్న తీన్మార్ మల్లన్న ఒక్కసారి కూడా గ్రాడ్యుయేట్స్ తరఫున గాని నిరుద్యోగుల తరఫున గాని విద్యార్థుల తరఫున గాని ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదు కానీ బీసీ వాదాన్ని తనపై వేసుకుని రాజ్యాధికారం సాధిస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని మళ్లీ ఇంకో రంగు పూసుకొని మొత్తం సమాజాన్ని నేనే ఉద్ధరిస్తాను అని ఊదరగొట్టే మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది కాబట్టి తెలంగాణ సమాజం మేలుకొని ఇలాంటి ఊసరవెల్లికి తగిన బుద్ధి చెప్పాలి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా ఉంటూ వారి గురించి మాట్లాడకుండా కేవలం అధికారాన్ని హెూదాని ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఊరేగుతున్న తీన్మార్ మల్లన్న ఏమాత్రం సిగ్గు ఉన్నా వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం

# జాతీయ పోషణ మాసం.. వశిష్టతను వివరిస్తూ.. ర్యాలీ



. చర్ల సెప్టెంబర్ 19( నిజం చెపుతాను ) జాతీయ పోషణ మాసం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు కొనసాగించడం జరిగిందని పోషణ మాసంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది గ్రామంలో ఐసిడిఎ.పివో చైతన్య నేతృత్వంలో పెద్ద ఎత్తున శుక్రవారంర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ప్రతి అంగన్వాడీ పరిధిలో గల లబ్ధిదారులు అందరికీ పోషణ మాసం యొక్క విశిష్టతను వివరిసస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈబాధ్యత ప్రతి అంగన్వాడీ టీచర్ యొక్క బాధ్యత అన్నారు గ్రామస్తులు కు అవగాహన కల్పించి వారితో పోషణ మాసం యొక్క ప్రతిజ్ఞను చెప్పించవలసిందిగా సిడిపిఓ చైతన్య అంగన్వాడి టీచర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో . సూపర్వైజర్లు తాటి . ఆదిలక్ష్మ. బందా .స్వరూప రాణి. పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పర్షిక నాగరాజు. అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# సెల్ టవర్ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఇంద్రనగర్ కాలనీవాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ కి చెందిన దక్షిణామూర్తి చారి తన మూడో అంతస్తు పెంట్ హౌస్ పైన ఎయిర్ టెల్ కంపెనీ వారి సెల్ టవర్ ను నిర్మించుకున్నారు సెల్ టవర్ కి సంబందించి ఎటువంటి పర్మిషన్ లేదు సెల్ టవర్ నిర్మాణం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులకి గురి అవుతున్నారు దీనివలన రేడియేషన్ సమస్య తొ పాటు అనేక ఆరోగ్య సమస్య లు కలుగుతున్నాయి కావున దయచేసి ఈ కాలనీ నుంచి సెల్ టవర్ నిర్మాణాన్ని తొలిగించాలని కాలనీ వాసులు అందరు బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వర్యం లో ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ సమస్య పై సానుకూలముగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్య ను తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జి యం శ్రీనివాస్. నాగేశ్వరావు నరసింహ విష్ణు రవి. తదితరులు పాల్గొన్నారు

# టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబెర్ గా జనసేన పార్టీ ఇంచార్జ్ నెమురి శంకర్ గౌడ్ నియామకం




నేరేడుచర్ల, సెప్టెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ ఆలయ చైర్మన్ నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్చార్జ్ శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి లో హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యం లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ,ఆయన మాట్లాడుతూ నేమూరి శంకర్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ వెంట ఉంటూ జనసేన పార్టీ ఇంచార్జి గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ, ఎన్నో పోరాటాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు , పార్టీ నిర్మాణ దశ నుండి కష్ట పడి పని చేస్తున్న వ్యక్తి అలాంటి వ్యక్తిని పవన్ కళ్యాణ్ గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగింది అని తెలియ చేశారు, రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా జనసేన పార్టీ బలోపేతం అయ్యే విధంగా పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఉన్నాయి అని ఆ విధంగా ముందుకు వెళ్తున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, కాటికం గోపాల్,శివ, వాసు, మట్టయ్య, ప్రసాద్, అర్జున్, వెంకన్న, అభి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# -గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వేజ్ వర్కర్ల సమ్మె..

**- ఐటీడీఏ పీవో స్పందించాలి..**



చర్ల సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)పెదమిడిసిలేరులో గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వర్కర్లు శుక్రవారం నాటికి 12.వతేది నుండి 8 రోజులు సమ్మె చేపట్టారు వీరికి బిర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపుమేరకు ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు ఎస్ కె.సాదిక్ నాయకత్వంలో సమ్మెకు సంఘీభావ తెలిపారు ఈ సందర్భంగా ఎస్టీ సెల్లు సెక్రెటరీ. కారం కన్నారావు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లు ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా వారిని పట్టించుకోవడంలేదని అన్నారు డైలీవేజి వర్కర్లకు రావలసిన జీతం బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు పర్మినెంట్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజాపాలనని చెప్పి ప్రజా వ్యతిరేక పాలన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తుందని వెట్టి చాకిరి చేయించుకుంటూ జీతాలు ఇవ్వకపోవడంతో వారు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రోజు గడవని కార్మికులకు జీతాలు ఆపి వేస్తున్నా అని ఆరోపించారు అధికారులు వెంటనే స్పందించాలి ఐ టి డి ఏ పీవో వీరి సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్యామల రామారావు కారం కోటేష్ పూనమ్ నారాయణ పూనం ముత్తయ్య తాంబ నరసింహారావు తాంబ లక్ష్మయ్య పూజారి శ్రీను పూజారి మహేష్ ఎస్.కె వహీద్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ' ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం "



నేరేడుచర్ల, సెప్టెంబర్ 19/నిజం చెపుతాంన్యూస్: నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కార్యక్రమంసెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.శ్రావణి స్త్రీ వైద్య నిపుణులచే 63 మంది మహిళలకు డా. రూఫస్ రాజ్ కుమార్ చిన్న పిల్లల వైద్య నిపుణులచే 46 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు చికిత్స అందించినట్లు వైద్యాధికారి డి. సౌమ్యశ్రీ తెలియజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.


# పసునూరు ఆదర్శ పాఠశాల లో ఫ్రెషర్స్ డే

నాగారం సెప్టెంబర్ 19. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాల లో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథులుగా ఎంఈఓ ప్రభాకర్ , ఎస్సై అవిలయ్య హాజరై విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, బాగా చదివి తల్లిదండ్రులకు, కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.గత సంవత్సరం స్టేట్ ర్యాంకు అభినందనీయం. ఈ సంవత్సరం మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు .ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు అధ్యాపకులు రవి సోమసుందర్, లింగరాజు



కృష్ణ నాగరాజు, వీరన్న ,అశోక్ ,నరేష్ లింగయ్య, మహేష్ ,సాధన రాధా ,సుమరాణి, విజయలక్ష్మి తిరుమల , విద్యార్థులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీగా కట్టా ప్రవీణ్ రెడ్డి నియామకం.



నేరేడుచర్ల, సెప్టెంబర్ 19/ నిజం చెపుతాం న్యూస్: ఉమ్మడి నల్గొండ జిల్లా మహాత్మాగాంధీయూనివర్సిటీ తెలంగాణ డిగ్రీఅండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టిపిడిఎంఎ) జాయింట్ సెక్రటరీగా నేరేడుచర్ల పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాలకు చెందిన కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం చౌటుప్పల్ లో జరిగిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిపిడిఎంఎ జిల్లా కార్యవర్గ సమావేశంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా 2025 -27 విద్యా సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టిపిడిఎంఎ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా, సూర్యాపేట జనరల్ సెక్రటరీగా పని చేసిన తనను తిరిగి నూతన కార్యవర్గంలో నియమించడం సంతోషదాయకమని అన్నారు. జాయింట్ సెక్రెటరీగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు బి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాదరామకృష్ణ,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ విజయ దుర్గ ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలు

- ది. 22- 9-2025 నుంచి 2-10-2020 విజయదశమి వరకు పూజా కార్యక్రమాలు .
- శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ సభ్యులఆధ్వర్యంలో

నేరేడుచర్ల, సెప్టెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలోని విజయదుర్గా ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ సమావేశంలో. శ్రీ విజయదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల (13వ) వార్షిక మహోత్సవ ఆహ్వాన శుభ పత్రిక స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీవిశ్వావసు నామ సంవత్సరము ఆశ్వీయుజ శుద్ధ పాఢ్యమి ది:22-09-2025 ది:02-10-2025 "విజయదశమి" వరకు "శ్రీదేవిశరన్నవరాత్రులమహోత్సవములు"నిర్వహించబడును.అందరూ ఆహ్వానితులే. పూజా కార్యక్రమముల వివరములు ది.22-09-2025 సోమవారం ఉదయం :00గంటలకుసుప్రభాతసేవమంగళవాయిద్యములు,పంచామృతాభిషేకం. ఉదయం 9:00 గంటలకు గోపూజ, విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశనం,దీక్షాదారణ, ఋత్విగ్వరణం, అఖండజ్యోతి స్థాపన, భగవత్ ధ్వజారోహణ, దేవతా ఆహ్వానము, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, చతుషష్ఠియోగిని, సర్వతోభద్ర మండల ప్రధాన కలశస్థాపన, మూలమంత్ర జపానుష్టానములు, మహన్యాస రుద్రాభిషేకములు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగములు. సాయంత్రం గం.ఎ 6:30 ని॥లకు వేదపారాయణములు, కుంకు మార్చనలు, దర్బారుసేవ, తీర్థప్రసాద వినియోగములు.ది. 22-09-2025 సోమవారం "శ్రీబాలాత్రిపుర సుందరీదేవి"ది 23-09-2025 మంగళవారం "శ్రీ గాయత్రీదేవి"ది. 24-09-2025 బుధవారం "శ్రీ అన్నపూర్ణాదేవి" ది. 25-09-2025 గురువారం "శ్రీ కాత్యాయనీ దేవి"ది.26-09-2025 శుక్రవారం "శ్రీ లలిత త్రిపురసుందరీ దేవి" "శ్రీ మహాలక్ష్మి దేవి" (స్త్రీలకు కుంకుమపూలు) ది.27-09-2025 28-09-2025 "శ్రీ మహాచండీ దేవి"ది. 29-09-2025 సోమవారం "శ్రీ సరస్వతి దేవి" (విద్యార్థినీ, విద్యార్థులకు సర్వతీపూజ)ది. 30-09-2025 మంగళవారం "శ్రీ దుర్గాదేవి" (చండీ హెూమం)ది 01-10-2025 బుధవారం "శ్రీ మహిషాసురమర్ధని దేవి"ది 02-10-2025 గురువారం "శ్రీ రాజరాజేశ్వరి దేవి" (విజయ దశమి) ప్రతినిత్యం జరిగే కార్యక్రమములు ప్రతిరోజు అమ్మవారిని పై స్వరూపాలుగా భావించి అర్చనలు మరియు అమ్మవారికి ప్రీతికరంగా శ్రీ ఛండీ సప్తశతి పారాయణ్ణం జరుగును.ది 22-09-2025 ఎ ఎ 02-10-2025 ఎ ఎ త్రికాల పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, జవ అనుష్ఠానములు, కుంకుమార్చనలు. మధ్యాహ్నం గం॥ 12:30 ని॥లకు నివేదన, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగములు. సాయంత్రం గం॥ 5:30 ని.ఎలకు దేవిసూక్తలలితా సహస్రనామ పారాయణములు, శ్రీ దేవి ఖడ్గమాల మరియు అష్టోత్తరశతనామముతో కుంకుమార్చన, దర్బారు సేవ, తీర్థ ప్రసాద వినియోగములు జరుగును.ది. 24-09-2025 బుధవారం ఉదయం గం.ఎ 8:30 ని॥లకు శ్రీ నింబ మహాలక్ష్మి సమేత శ్రీ



అశ్వద్ధనారాయణ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవము (రావి చెట్టుకు, వేప చెట్టుకు) జరుపబడును.ది. 26-09-2025 శుక్రవారం ఉదయం గం.ఎ 8:30 ని॥లకు శ్రీమహాలక్ష్మి దేవికి ప్రీతిగా దీర్ఘ సౌమాంగల్యాభివృద్ధికి, సువాసీనులచే, వివాహ ప్రాప్తికి కన్యలకు అనుకూల వరప్రాప్తికి సామూహిక కుంకుమార్చనలు, జరుపబడును.ది. 27-09-2025 శనివారం ఉదయం గం॥ 10:04 ని॥లకు "శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం మరియు "మహా అన్నప్రసాద వితరణ"ది. 29-09-2025 సోమవారం ఉదయం గం.ఎ 8:30 ని॥లకు సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం (మూలా నక్షత్రం) కావున విద్యాప్రాప్తికై, జ్ఞాపక శక్తికై, ఉద్యోగ ప్రాప్తికై విద్యార్థినీ, విద్యార్థులచే సరస్వతీ పూజకార్యక్రమాలు జరుపబడును.ది 30-09-2025 మంగళవారం (దుర్గాష్టమి) పర్వదినమును పురష్కరించుకొని అగ్ని ప్రతిష్ఠ, ఆవాహిత దేవతా సహిత శ్రీ "చండీ సప్తశతి హెూమం" జరుపబడును.ది 02-10-2025 శుక్రవారం (విజయదశమి రోజున) ఉదయం9:00గంటలకుకలశోద్వాసన,ఆవాహిత,దేవతశాంతికరపౌష్టిక .జయాదిహెూమాలు, మహాపూర్ణాహుతి, అవబృతస్నానము, శరన్నవరాత్ర ప్రధాన కుంభవసంతోత్సవం (అమ్మవారికి పడిబియ్యం నింపుట) మహదాశీర్వచనము, పండితసత్కారములు., సాయంత్రం గం॥ 4:30 ని॥లకు విజయదుర్గా అమ్మవారి గుడి ప్రాంగణంలో వైభవంగా "శమిపూజ" మహోత్సవము నిర్వహించబడును.ది.04-10-2025 శనివారం సాయంత్రం గం॥ 4:30 ని॥ల నుండి "అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు" కార్యక్రమము.ఎంగిలి పువ్వు బతుకమ్మ :.ది. 21-09-2025 ఆదివారం రోజున మన నేరేడుచర్ల గ్రామములో "ఎంగిలి పువ్వు బతుకమ్మ" కార్యక్రమాలు అమ్మవారి ఆలయములో జరుగును. చివరి రోజున ది. 29-09-2025 "సద్దుల బతుకమ్మ" రోజున "పెద్ద బతుకమ్మ" లకు ఆకర్షణీయమైన బహుమతులు లక్కీ మహిళ డ్రా తీయబడును. ప్రతిరోజు "అమ్మ వారి చీరల" కు ఆలయములో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనైనది. కావలసినవారు అట్టి చీరలను కౌంటర్ నందు తీసుకొనగలరు.బతుకమ్మలు తెచ్చిన ప్రతి మహిళకు ఒక ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడునుపై కార్యక్రమాలు అన్నియు శ్రీ విజయ దుర్గఆలయ కమిటీ ఆధ్వర్యములోఉత్సవాలునిర్వహించబడును.

# హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- విద్యా వైద్యానికి పెద్దపీట వేసింది ఆనాటి కేసీఆర్ ప్రభుత్వమే**

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

అదిలాబాద్ సెప్టెంబర్ 19,(నిజం చెపుతాం) తాంసి మండల కేంద్రంలో గత కేసీఆర్ ప్రభుత్వంలో రూ. 20 లక్షలు మంజూరు అయిన నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తో పాటు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్



జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విద్య వైద్యానికి పెద్దపీట వేశారని ప్రతీ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో ముందుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ, పిఆర్ ఏఈ ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ,కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒకవైపు ప్రభుత్వ జీతం...ఇంకోవైపు విలేకరి హెూదాలో చలామణి

**- ప్రభుత్వ ఉద్యోగి స్వతంత్రంగా వార్తలు రాయగలడా?**

**- తన అధికారి నిర్ణయాలపై వార్తలు రాస్తే విరోధం తలెత్తదా ?**

**- మండల అధికారులపై మండిపడుతున్న నాగారం ప్రజలు**

**- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ నాగారం మండల ప్రజల డిమాండ్**




నాగారం సెప్టెంబర్ 19. నిజం చెపుతాంమండలంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఒకవైపు ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ జీతం అందుకుంటునే, ఇంకోవైపు విలేకరి హెూదాలో చలామణి అవుతున్న సంఘటన తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భాగస్వామ్యమైన ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట్ ఉద్యోగాలు చేసుకుంటూ ప్రభుత్వ వేతనం పొందుతూ రిపోర్టర్లుగా చలామణి అవ్వడం ఏమిటని మండల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు. అయితే కొందరు ఉద్యోగులు అదే సమయంలో విలేకరులుగా వ్యవహరిస్తూ రెండింటిని ఏకకాలంలో కొనసాగించడం గమనార్హం. ప్రజల సమస్యలపై రిపోర్ట్ చేయాల్సిన విలేకరి, అదే ప్రభుత్వ విధానాలపై కాపలదారుగా పనిచేసే ఉద్యోగి కావడం విరుద్ధమని మండల ప్రజలు భావిస్తున్నారు.మండల రాజకీయ పార్టీలు కూడా దీనిపై స్పందిస్తున్నారు. ఒకేసారి రెండు పడవలపై కాలు వేసినట్లే అని ఇది అని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల కష్టాలను వెలుగులోకి తేవాల్సిన విలేకరి స్వతంత్రతను కాపాడుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాల్సిన వ్యక్తులు అటు జర్నలిజంకి రావడం తప్పని వారు చెప్పున్నారు. ఈ వివాదం పై ఉన్నతాధికారు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛ పవిత్రమైనది అదే వృత్తిగా కొనసాగాలంటే స్వతంత్రత ఉండాలి. ఉద్యోగం చేస్తూనే విలేకరి హెూదాలో తిరగడం ప్రజలకు మోసం చేసినట్టే అని ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతుంది

# గురుపూజోత్సవం పురస్కరించుకొని మండల ఉత్తమ ఉపాధ్యాయుల కు సన్మానం.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో గురుపూజోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో పి సోమసుందర్ రెడ్డి తాసిల్దార్ సైదులు గౌడ్ముఖ్య అతిథులుగా మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఎల్ శ్రీనివాసరావు అతిథులుగా హాజరై ఉత్తమఉపాధ్యాయులను సన్మానించారు టి నారాయణమ్మ మేడారం హైస్కూల్ జె శ్రీనివాస్ ఏ అశోక్ కుమార్ దిర్శించర్ల హైస్కూల్ టి రామమూర్తి, బి బికోజి,ఎస్డి అఫ్రూన్ నేరేడుచర్ల హైస్కూల్ సిహెచ్ సరిత చింతకుంట్ల పి రవికుమార్ బి వెంకటేశ్వరరావు వి రాజేష్ ఎన్ గోపి తేజస్విని వి రవీందర్ రెడ్డి మండల పరిధి ప్రాథమిక పాఠశాలల నుండి సన్మానం అందుకున్నారు కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు ఎం బాలు కట్ట పరశురాములు టి రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాలనాయకులు వై సత్యనారాయణ రెడ్డి ఆర్ శ్రీనయ్య ఎం సైదులు అక్కయ్య బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్... కేసు నమోదు

**- సీఐ వేణుగోపాల్ రావు..**

మాడ్గుల సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని కలకొండ గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా మాడ్గుల పోలీస్ స్టేషన్ సిబ్బందికి అనుమానాస్పదంగా ఒక టిప్పరు టీఎస్ 07 యూకే 5535 కనిపించడంతో అట్టి టిప్పర్ ను అపి తనిఖీ చేయగా టిప్పర్ నిండా ఇసుక నింపబడి ఉన్నది వెంటనే ఇసుక రవాణా గురించి అనుమతులు ఆడగగా డ్రైవర్ నెల్లెపల్లి శ్రీశైలం తన వద్ద ఎటువంటి అనుమతులు లేవని చెప్పినాడు.ఇట్టి ఇసుకను తన యజమాని బాలమోని చంద్రయ్య ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ మండలంలోని బైరాపూర్ గ్రామ సమీపంలోని వాగు నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిపినాడు.దాంతో




అట్టి టిప్పరు పోలీస్ స్టేషన్ కు తరలించి ఇట్టి సంఘటనలో బాధ్యులైన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వేణుగోపాలరావు వెల్లడించారు.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసరలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను



తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,సెప్టెంబర్ 19,(నిజం చెపుతాం న్యూస్)పెంబి మండలం పసుపుల గ్రామానికి చెందిన భూక్య భీంసింగ్ మరియు ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలానికి చెందిన న్యాయవాది గాంధారి నరేంద్రనాథ్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని యశోద,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు.





# అధైర్య పడకు అండగా ఉంటా భరోసానిచ్చిన ఆడే గజేందర్



నేరడిగొండ సెప్టెంబర్ 19(నిజం చెపుతాం )ఈ రోజు నేరడిగొండలోని క్యాంప్%ఝు% కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ%ఎ్షృ%ఇంచార్జి ఆడే గజేందర్ కి దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గజేందర్ అన్న నాకు దాదాపు 9 లక్షల 55 వేల ఖర్చు అయినవని మీరు ప్రభుత్వం నుండి ఆదుకోవాలని ఆడే గజేందర్ ని కోరారు, ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అనిల్ నీకు అండగా ఉంటా, అధైర్య పడకు నీ బాధ నాకు తెలుసు నిన్ను ఆర్థికంగా ఆదుకొనే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి నిన్ను ప్రభుత్వం నుంచి అదుకొనే విదంగా చూస్తానని ఆయన భరోసా కల్పించారు

# విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

**నేరడిగొండసెప్టెంబర్19 (నిజం చెపుతాం)**




విశ్వకర్మ సాంస్కృతిక సామాజిక వ%శ్రీ% స్థితిగతులు రాజకీయ గిరిచైతన్య ఆర్థిక స్వాలంబన కొరకు ఆదిలాబాద్ నుండి అసెంబ్లీ వరకు శ్రీ విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో మరియు రాచకొండ రాజశేఖర్ ఆధ్వర్యంలో నేరేడిగొండ సంఘం వారు స్వాగతం పలికారు సంఘం సభ్యులు అధ్యక్షులు బండారి మండాజి శ్రీనివాస్ తుమ్మాజి బ్రహ్మయ్య శ్రీ రామోజీ వెంకటరమణ గట్టు నారాయణ మేడిచెల్మప్రవీణ్ కుమార్ జనార్ధన్ శ్రీరామోజీ ప్రవీణ్ కుమార్ నేరడిగొండ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# రీజినల్ రింగ్ రోడ్డుతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ

- అమాయక రైతులను ఉసిగొల్పి రోడ్లెక్కించడం ప్రతిపక్ష నాయకులకు తగునా..
- అభివృద్ధికి అడ్డుపడడం ప్రతిపక్ష నాయకులకు న్యాయమేనా..
- అధికారం కోసం ప్రతిపక్ష నాయకుల ఆరాటం ..
- త్రిబుల్ ఆర్ తో మారుమూల ప్రాంతాలు అభివృద్ధి చెందోద్దా!

మాడ్గుల సెప్టెంబర్ 18 (నిజం చెపుతాం): కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల, ఆమనగల్,తలకొండపల్లి మండలాలలోని వివిధ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశ అనుసారం సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయగా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్వలేక రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోయే అమాయక రైతులను రెచ్చగొట్టి రోడ్లపై ఎక్కించి ధర్నాలు రాస్తారోకోలు చేయించడం ప్రతిపక్ష నాయకులకు తగునా అని కల్వకుర్తి నియోజకవర్గంలోని కొంతమంది ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కల్వకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజవర్గంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయల నిధులు అభివృద్ధి పనులకు కేటాయిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకుల కండ్లతో చూడలేక, చెవులతో వినలేక ఈ ప్రాంతాన్ని ఎలాగైనా అభివృద్ధి చెందకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయే రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయడం తప్ప ఒరిగేదేంలేదని త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మించే సమీప గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.కల్వకుర్తి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఆయన ఎమ్మెల్యే కొనసాగుతున్న తరుణంలో ఒక గ్రామంలోనే 1300 ఎకరాల భూమి రిజర్వాయర్ కోసం సన్న,చిన్న కారు రైతుల నుండి సేకరిస్తుంటే పల్లెత్తి మాట్లాడని ఆయన ఈనాడు స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే ఆయన కళ్ళతో చూడలేక ప్రజలు అనుకుంటుంటే చెవులతో వినలేక ఎలాగైనా త్రిబుల్ ఆర్ నిర్మాణాన్ని అడ్డుకోవాలనే దురుద్దేశంతో అమాయక రైతులను రెచ్చగొట్టి ధర్నాలు, రాస్తారోకాలు చేయించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఈ ప్రాంత ప్రజలు ఆయన పై మండిపడుతున్నారు.........

--------------

**జింకల భాస్కర్**



కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చూడలేక అమాయక రైతులను రెచ్చగొట్టి త్రిబుల్ ఆర్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని సకల ప్రయత్నాలు చేస్తున్నాడు..

మాడ్గుల ఇర్విన్ లో రిజర్వాయర్ నిర్మాణం కోసం సన్న,చిన్న కారు రైతుల నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1300 ఎకరాల భూమిని సేకరిస్తుంటే మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారంలో ఉడి ఆ రైతుల గురించి ఏనాడు ఆలోచించని ఆయన ఈనాడు త్రిబుల్ ఆర్ నిర్మాణంలో భూములు కోల్పోయే అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నాడు...



**దామర్ల అశోక్ ఇర్విన్**

త్రిబుల్ ఆర్ కి ప్రభుత్వం ఏదైతే రేటు నిర్ణయించారో అదే తరహాలో ఇర్విన్ రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అదే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చినట్లయితే మా ఇర్విన్ రిజర్వాయర్ రద్దు చేయాలి, లేదంటే ఇర్విన్ రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలి...



**బొడ్డు.శంకర్ ఇర్విన్**


# ఆశ్రమ పాఠశాలల ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఆత్రం సుగుణక్క



అదిలాబాద్ సెప్టెంబర్ 19,(నిజం చెపుతాం): గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను హైదరాబాదులో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సుగుణక్క మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. ముఖ్యంగా గత 10 నెలలుగా బకాయిగా ఉన్న వేతనాలను తక్షణం విడుదల చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి, జి.ఒ 60 ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో వేతనాలు చెల్లించాలన్నారు. వేతన సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో, వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మె విరమించేలా చర్చలు జరిపేందుకు తాను కూడా వారితో మాట్లాడుతానని చెప్పారు. వెంటనే ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేలకు ఫోన్ చేసి సమ్మె విరమించేలా చూడాలని తగిన ఆదేశాలు జారీ చేశారు.సుగుణక్క మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను మంత్రికి విన్నవించానని,మంత్రి సానుకూలంగా స్పందించినందున త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19 నిజం చెపుతాం) పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర (%మీఞా%) కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025–26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టిన బోలోరో వాహనం

ఇచ్చోడ సెప్టెంబర్ 19,(నిజం చెపుతాం )ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక నిర్మల్ బైపాస్ వద్ద ఉట్నూరు నుండి బోథ్ ఎక్స్ రోడ్ పోచ్చెర క్రాస్ రోడ్ నుండి కిన్వట్ వెళ్ళే టీజీ01జడ్ 0011 బస్ ను వెనుక నుండి బోలోరో ఢీ కొట్టింది అందులో 10 పశువులున్నాయి .ఒక్క పశువు మృతి చెందినట్లు మూడు పశువులు తీవ్ర గాయాలకు గురయ్యాయి . గాయపడిన పశువులకు ప్రథమ చికిత్సను అందించారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన పోలీసులు నంబర్ ప్లేట్ ప్రకారం మహారాష్ట్ర కు చెందిన వాహనంగా గుర్తించారు. బస్సులో ప్రయాణిస్తున్న కండక్టర్ కు గాయాలు, ప్రయాణికు లకు ఎలాంటి ప్రమాదం జరగలేదు సురక్షితం గా ప్రయాణికుల కోసం వేరే బస్ ఏర్పాటు చేసిన ఆర్టీసీ అధికారులు రోడ్డు ప్రమాద ఘటన స్థలం నుండి బోలోరో పికప్ వాహన డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



# సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు.అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగిన పాఠశాల విద్యార్థుల ఎన్నికలు




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)ఈరోజు సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల పైన అవగాహ కోసం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికలు జరిపించారు. ఈ ఎన్నికలో విద్యార్థుల తమ ఓటు హక్కు వినియోగించుకుని తమ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. హోరాహోరీగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా గెలుపొందిన పల్లెర్ల రాఘవ, హెడ్ గర్ల్ షేక్ అలీమా లకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు వీడీసీ అధ్యక్షులు కే.పోశెట్టి, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ ఏఎంసి డైరెక్టర్ అహ్మద్ ముక్తార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ షెఫిక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీలత లక్ష్మన్గ్రామ పెద్దలు,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు సన్మానించిన ఎమ్మెల్యే



నేరడిగొండ సెప్టెంబర్ 19(నిజం చెపుతాం,) కేసీఆర్ కాలనిలో అన్ని వసతులు కల్పిస్తాం భీంపూర్ మండలంలోని కరంజి టి లో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు గత ప్రభుత్వంలో కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఈరోజు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశాలు చేసుకున్న పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ కాలనిలో త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావలని అన్నారు. వీరి వెంట పంచాయతీ రాజ్ ఈఈ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

# బామ్ని కే గ్రామ పాలనాధికారిగా భీమేష్

లోకేశ్వరం,సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలో శుక్రవారం గ్రామ పాలనాధికారిగా భీమేష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విడిసి ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విట్టల్, వీడీసీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలంటూ మంత్రికి వినతి...





### - ప్రైవేటు సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని రద్దు చేయాలి...

గండిపేట్, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఇబ్రహీం బాగ్ కు చెందిన స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం అధ్యక్షులు సిరుగు మల్లే రాజు వస్తాద్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం లంగర్ హౌస్ ఇబ్రహీం బాగ్ లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయించడంతో ఇబ్రహీం బాగ్ ప్రజలకు దహన సంస్కారాలు చేసుకోలేని పరిస్థితి నెలకొంటుందని వివరించారు. 17 ఎకరాల గైరాన్ భూమి స్థలం ప్రభుత్వం స్మశాన వాటికకు కేటాయించడంతో అనేక సంవత్సరాలుగా దహన సంస్కారాలు చేసుకొని సమాధులను నిర్మించుకోవడం జరిగిందన్నారు. స్మశాన వాటిక స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి స్మశాన వాటిక స్థలం విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడి ఇబ్రహీంబాద్ ప్రజలకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రాజు వస్తాద్ తెలిపారు. అంతేకాకుండా కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌసర్ మోహిని ఉద్దీన్ కు కూడా వినతి పత్రం అందించిన వారిలో ప్రధాన కార్యదర్శి వి ఎస్ రాజు, ప్రతినిధులు దయానంద్, రాకేష్ పటేల్, విశాల్ పటేల్ తదితరులు ఉన్నారు.

# సామాజిక న్యాయమే లక్ష్యంగా మహాజన సేన పార్టీ ఆవిర్భావం : రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్.



సోమాజిగూడ, సెప్టెంబర్ 19(నిజం చెప్తాం): సామాజిక న్యాయం సాధించడం కోసం మహాజన సేన పార్టీ ఏర్పాటు అయ్యిందని,బీసీ, ఎస్ సి, ఎస్ టి లు ఐక్యంగా కలిసి సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా వస్తున్న ఏకైక పార్టీ మహాజన సేన పార్టీ మాత్రమే. పార్టీ ఆవిర్భావ సభలో మహాజన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి,బీసీ, మైనార్టీ లకు రాజ్యాధికారం దక్కడమే లక్ష్యంగా గతం నుండి నేటి వరకు కేవలం రెండు కులస్తులు మాత్రమే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారన్నారు.రాష్ట్ర జనాభా లో 85 శాతం ఉన్న బహుజన ప్రజలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని,బహుజనులు కేవలం ఓటర్లుగా మిగిలి పోవడం బాధాకరమని,ఎస్ టి,బీసీ, మైనార్టీ లకు రాజ్యాధికారం దక్కడం కోసమే మహాజన సేన ఆవిర్భావం జరిగిందన్నారు.రాజ్యాధికారం సాధించడం కోసం బహుజనులందరిని ఐక్యం చేసి 2028 ఎన్నికల వరకు బహుజనుల ఐక్యత చాటడం కోసం మహాజన సేన పార్టీ అహర్నిశలు శ్రమిస్తుందని ఆయన తెలిపారు.ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ప్రజలను, ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు.బహుజనులలో చైతన్యం తేవడానికి గత కొన్నేళ్లుగా కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికి మహాజన సేన ఆహ్వానం పలుకుతుందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధులుగా గట్ల రాజన్న, నేదునూరు సంపత్ కుమార్, మంగమ్మలను నియమిస్తున్నట్లు ప్రదీప్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ రావు, ప్రశాంత్ లతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ దార్శనికత - సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అనే జాతీయ కార్యశాల

### - గాంధీ జ్ఞాన ప్రతిష్ట గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహణ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డా.కుమార్ మొలుగరం చే విగ్రహావిష్కరణ జరిగింది జాతీయ కార్యశాల ని తెలంగాణా ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డా.గున్న రాజేందర్ రెడ్డి గాంధీ జ్ఞాన కేంద్రాల సమన్వయ కర్త డా.గాంధారి ప్రభాకర్ పాల్గొన్నారు ఆర్య వైశ్య కమీషన్ చైర్మన్ కాల్వ సుజాత గాంధీ నేచురోపతి మెడికల కళాశల ప్రిన్సిపాల్ ఎంవి మల్లికార్జున్, డా.ఎం.మహేశ్వర్ ఎన్ఐఎన్ నుండి జె.ఎన్.టి.యు. నుండి ఆచార్య బి.క్రాంతి కుమార్ ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.నాగసూరి వేణుగోపాల్, సెట్విన్ ఎండి డా.కె.వేణుగోపాల్ డా.బి.నాగేశ్వర్ రావు కాలుష్య నియంత్రణ మండలి నుండి, ఆచార్య డా బ్యాస మోహరానా టిస్ హైదరాబాదు కేంద్రం నుండి, ఆచార్య ఇ విద్యాసాగర్ ఉస్మానియా నుండి విచ్చేసి ప్రసంగించారు గాంధీజీ నియమాలతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కుమార్ మొలుగరం ఉద్ఘాటించారు. సదస్సు ఆవిష్కర్త ఆచార్య ఇ.పురుషోత్తం గారు మాట్లాడుతూ నేటి తరానికి గాంధీ రోల్ మోడల్ అని కీర్తించారు. డా గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, నైతిక జీవనం, మితాహారం వంటి గాంధీ సూత్రాలు అందరూ పాటించాలని కోరారు. సాదాసీదా జీవన విధానం, మిత వినియోగం , పారిశుధ్యం గాంధీజీ సూత్రాలని గాంధారి ప్రభాకర్ తెలియజేశారుఅక్టోబర్ పది నుండి జరుగబోవు సుస్థిర జ్ఞాన సదస్సులు విజయవంతం చేయాలని శ్రీమతి కల్వ సుజాత కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా గాంధీ అశయాలతో సేవారంగంలో రాణించాలని కోరారు సదస్సు సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతీ విద్యాసంస్థకీ గాంధీ నియమావళిని పరిచయం చేస్తామన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన వంగ వీర రఘు (హింది పండితుడు, జెడ్పీహెచ్ఎస్ అనంతరం (గ్రామం) మరియు జనగాం జిల్లాకు చెందిన ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ లోకుంట్ల రమేష్‌లను ఎంపీడీఓ దేవేందర్ రావు,ఎంఈఓ అగ్గి రాములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సీనియర్ జర్నలిస్ట్ బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ వీర రఘు,రమేష్ అవార్డు అందుకోవడం గర్వకారణమని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు,నందాదీపం వెంకటేష్,నాగు శ్రీధర్ రావు,మారుపాక రాజిరెడ్డి,ఏమల్ల అరుణ,ధర్మ మంజుల,ఆకుల శ్రీలత,చిలుకూరి రవీందర్ రెడ్డి,నవ్వ శ్రీధర్ రావు,గంగిశెట్టి శ్రీనివాస్,కోకల శ్రీనివాస్,బొంకూరి బాల నర్సయ్య,జన్నే బాలరాజు,సామిరెడ్డి,బంగారయ్య తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.అలాగే స్నేహ యూత్ అసోసియేషన్ 1987%-%88 ఎస్ఎస్సి సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# ఇంద్రపాల ముత్యాలమ్మ నూతన దేవస్థాన నిర్మాణంకై సమావేశం





చౌటుప్పల్,సెప్టెంబర్19 (నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో ఆనాదిగా పూజలు అందుకుంటున్న ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి నూతనంగా దేవస్థాన నిర్మాణానికి సంబంధించి పలు కుల సంఘాలు దేవస్థానం ఆవరణలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ముందుగా అమ్మవారికి కుమ్మరులు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఘనంగా అన్ని కులాల వారు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా గ్రామ దేవతలను కొలుచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దీనిలో భాగంగా గుడి నిర్మాణానికి త్వరలో కమిటీని ఏర్పాటు చేసుకొని,గుడి నిర్మాణానికి పూనుకుంటామని తెలిపారు.విజయదశమి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 22న శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.దీనికిగాను త్వరలో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అక్టోబర్ 2వ తేదీన ఘనంగా దసరా పండగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహింస్తామన్నారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో పలు కుల సంఘాల పెద్దలు చింతకింది అంజయ్య గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి,ఎరుకల భీమయ్య గౌడ్,ఎర్రసాని సతీష్ యాదవ్,ఎరుకల నరేష్ గౌడ్,చింతకింది శేఖర్ గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్,పల్చం ఉత్తరయ్య ముదిరాజ్,పాశం రామాంజనేయులు ముదిరాజ్,పాలకుర్ల స్వామి గౌడ్,ముత్యాల మోహన్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్, ఎల్లంకి పాండుగౌడ్,ఎరుకల మల్లేష్ గౌడ్,తొర్పునూరి మల్లేష్ గౌడ్,చెరుకు శివ గౌడ్,మారుపాక నాగరాజు,మారుపాక నరేష్,పల్చం సత్యం,లోకమోని మల్లేష్,సురిగి రాములు,భరత్ కుమార్,నరసింహ చారి,అనంతుల నరసింహ,ఎరుకల రాములు,రాజపేట శ్రీశైలం,ఎరుకల వెంకటేశం,మహిళలు ఆవుల అండాలు,బాలమణి,మారుపాక యాదమ్మ, కేతమ్మ,శాలివాహన సంఘం అధ్యక్షులు సిలువేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...





### - భవన నిర్మాణ కార్మిక సంఘం

చౌటుప్పల్,సెప్టెంబర్ 19నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘాల 4వ మహాసభలు శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.కొండూరు రోడ్ లో గల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి,ర్యాలీ ద్వారా గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటం రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక చట్టం,ఐక్యత పోరాటాల పలితంగా దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు తద్వారా సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు.లేబర్ కోడ్ రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు పని సమయాలలో మరణించిన,సహజ మరణాలతో పాటు పూర్తి అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు,చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టడమే మానేశారు.దీంతో నిర్మాణరంగా కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.భవన నిర్మాణరంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.55 సంవత్సరాలు దాటిన కార్మికులకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్లు,పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,అడ్డాల నిర్మాణం,సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ...సంక్షేమ పథకాలు అమలులో అవినీతిని అరికట్టాలని,జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు.గత పోరాటాలను సమీక్షించి,భవిష్యత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు ఈ మహాసభలు ఉపయోగపడ్డాయని అన్నారు.ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే స్వాములు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్,సిఐటియు జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు,కూరెళ్ళ నరసింహ, చీమకండ్ల శ్రీరాములు,గుణమోని రాములు,కాలకుంట్ల శివ,కోట సంధ్యారాణి,ఆర్.మల్లేశం, రామచంద్రం,గాదె కృష్ణ, మారయ్య,జాంగిర్,నెలికంటి నరసింహ,సైదులు,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంక్‌కు జాతీయ అవార్డులు

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్19:(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పోచంపల్లి కో -ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు రెండు జాతీయ అవార్డులు లభించాయి. బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబై సంస్థ వారు గోవాలో నిర్వహించిన జాతీయ కో -ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సమ్మేళనంలో సంవత్సరానికి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ జాతీయ అవార్డులను అందజేశారు.పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చెర్మన్ తడక రమేష్ గారు, సీత శ్రీనివాస్ గారు ఈ జాతీయ అవార్డులను అందుకున్నారు.



# కాచారం కుమ్మర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)
మండలంలోని కాచారం గ్రామంలో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించగా.ఈ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్ గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ల నాయకత్వంలో,జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి బహుపేట ప్రధాన కార్యదర్శి గంగాధరి సాగర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ ఎన్నికల్లో పారెల్లి



ఆంజనేయులు అధ్యక్షుడిగా,కందుకూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా,దామెర సంపత్ కోశాధికారిగా,పారెల్లి సాగర్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరియు కార్యవర్గ సభ్యులుగా కందుకూరి యాదయ్య,దామెర బిక్షపతి,పారెల్లి పాండు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# దేవలమ్మ నాగారం జెడ్పిహెచ్ఎస్,ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టై,బెల్ట్ లు బహుకరించిన సిలువేరు మంగయ్య




చౌటుప్పల్,సెప్టెంబర్19 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధి మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ ట్రెజరీ సిలువేరు మంగయ్య తన సొంత గ్రామానికి సేవ చేయాలన్న దాతృత్వంతో విద్యార్థులకు టైలు,బెల్టులు చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్, ఎస్సై ఉపేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ.. నేను కూడా చిన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే మీలాగానే కింద కూర్చొని చదువుకున్నానని, మాకు ఆ కాలంలో సరి అయిన స్కూల్ డ్రెస్సులు కానీ చెప్పులు కానీ ఉండేవి కావని తెలిపారు. పట్టుదలతో చదువుకొని ఈ స్థాయికి వచ్చానన్నారు.ఈ గ్రామ నివాసి,ఇదే పాఠశాలలో చదువుకున్న సిలువేరు మంగయ్య ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలని మీకు టై,బెల్టులు బహుకరించడం చాలా అభినందనీయం అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని,నవ సమాజ స్థాపనకు చేయూతనియాలని అన్నారు.అలాగే దాత సిలివేరు మంగయ్య ను అభినందించి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాస్ జగన్,ఎంఈఓ గురువారావు,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి,మహమ్మద్ పాషా, వెంకటేశం,వేముల నరసింహ,బోలోజు రాజు చారి,చింతల ప్రభాకర్ రెడ్డి,సిలివేరు శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్- 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్



డిండి సెప్టెంబర్ 19 నిజంచెపుతాం: ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలనిసమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో గురువారం నాడు హైదరాబాద్ లో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియం లో గోల్డెన్ ఫ్యూచర్ సేవా ఫౌండేషన్ వారు, మోర్ద్ ఆర్గనైజేషన్ 28 సంవత్సరాల వేడుకలలో భాగంగా ఇంపాక్ట్- 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు ను సమాచార హక్కు చట్టం రక్షణ సమితి (ఆర్టీఐ-2005) రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

# యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి

**- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లెపాటి మాధవులు**



యాదగిరిగుట్ట,సెప్టెంబర్19 (నిజంచెపుతాం) ఎన్నికల సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ యువతకు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు,తాజా మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు డిమాండ్ చేశాడు. శుక్రవారం మల్లాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలను అట్టకెక్కించారని, విద్యార్థి, నిరుద్యోగులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. లక్షలమంది నిరుద్యోగ యువత నుంచి రాజీవ్ యువ వికాసం పేరుతో తీసుకున్న దరఖాస్తులను చెత్త కుప్పలో వేశారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉంది అని కాలయాపన చేస్తే రాబోయే రోజులలో యువత పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌడ శ్రీశైలం,కర్రె చంద్రశేఖర్,కారింగుల కిష్టయ్య,ఇండ్ల ప్రసాద్,మోటే శేఖర్,ఓరిగంటి శ్రీధర్, ఆచారి, పల్లెపాటి నాగరాజు,కొండం శ్రీకాంత్,కోమారాజు భరత్, కర్రె చింటూ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో కిరణ్ ఆసుపత్రి కంటి వైద్య శిబిరం





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 19..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సౌజన్యంతో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. 25 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కిరణ్ కంటి ఆసుపత్రి మెయిన్ బ్రాంచ్ కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది అక్షర సత్యమని పేర్కొన్నారు. కంటి సంబంధిత ఇబ్బందులను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. సామాజిక సేవ చేయటంలో కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం పలువురికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్స్ జి మాణిక్యం,ఎ. శ్రీనివాస్. ఎన్. సుధాకర్, బి.మల్లికార్జునరావు , మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎసి.ఆర్.ఎం.యు ఆలేరు బ్రాంచ్ మహా ధర్నా




ఆలేరు సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సవరణ సంఘాన్ని జనవరిలో ప్రకటించినప్పటికీ,దాని అమలులో జరుగుతున్న అసాధారణ జాప్యాన్ని నిరసిస్తూ,1968 సెప్టెంబర్ 19వ తేదీన కనీస వేతనం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరిస్తూ,వారి స్ఫూర్తితో శుక్రవారం ఎస్ సి ఆర్ ఎం యు పిలుపుమేరకు ఆలేరు బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమం బి.తిరుపతి రావు గౌరవ చైర్మన్‌గా,సెక్రటరీ దేవరాజు ఎలేందర్ సారథ్యంలో ఆలేరు బ్రాంచ్ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనగా జరిగింది.ఈ సందర్భంగా ఆలేరు బ్రాంచ్ చైర్మన్ కామ్రేడ్ బి.తిరుపతి రావు మాట్లాడుతూ ఉద్యోగులకు శ్రమకు తగిన ఫలితం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.1968లో ఎర్రజెండా నీడలో అనేక మంది కార్మికులు పోరాడారని,నేడు పే కమిషన్ ద్వారా కనీస వేతనం సాధించడం వారి ప్రాణత్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు.అలాగే బ్రాంచ్ సెక్రటరీ దేవరాజు ఎలేందర్ మాట్లాడుతూ వెంటనే 8వ వేతన సవరణ సంఘాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి,కార్మికులకు లాభదాయకమైన ఫిట్‌మెంట్ ఫ్యాక్టరీ ఇవ్వాలని,అలాగే కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో ఇంజనీరింగ్ కార్మికులు,మహిళా సోదరీమణులు,సీనియర్ నాయకులు,ఆపరేటింగ్ విభాగం,టిఆర్డి కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వేణుబాబు,వైస్ చైర్మన్ రవి కిరణ్,వైస్ చైర్మన్ స్వర్ణలత,అసిస్టెంట్ సెక్రటరీ తిరుపతి,అసిస్టెంట్ సెక్రటరీ శ్రీధర్,డివిజనల్ యూత్ కమిటీ మెంబర్ బత్తుల కిరణ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ,8వ వేతనం ద్వారా ఉద్యోగులకు సరియైన జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే వర్కింగ్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాధర్నాను విజయవంతం చేశారు.

# పెదవలస ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో అంబులెన్సు - డ్రైవర్ సదుపాయం కల్పించాలి



– జీకే వీధి వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరి జిల్లా సెప్టెంబర్ 19ఈరోజు పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు క్యాంప్ కార్యక్రమం లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెదవలస ఆసుపత్రి లో చాలా కాలంగా అంబులెన్సు లేదు, అదే విదంగా డ్రైవర్ సౌకర్యం కూడా లేక పోవడం తో బూదరాళ్ల, పెదవలస, లక్కవరపేట, దేవర పల్లి, సంకడా, రింతాడా పంచాయితీ ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి మా సమస్యను పరిష్కారం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ విషయాలు పై పాడేరు నియోజకవర్గ శాసనసభ్యుడు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో జీ కె వీధి వైస్సార్ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ పెదవలస పంచాయితీ వైసీపీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, జీకే వీధి వైస్ ఎంపీపీ లోత దేముడు, జీకే వీధి మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు మావూరి రామారావు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్, మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,మండల కార్యవర్గ సభ్యులు ముప్పల చిన్నబ్బాయి, జర్రెల పంచాయితీ ఉపాధ్యక్షులు జోభ స్వామి నాధం,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**- విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి**

**- తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి ఎస్పీ**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, మీరు అనుకున్న లక్ష్యాలను సాధించానుకుంటే నిబద్ధత కఠోర సాధన చేసి. ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధించుకోవచ్చని, యువత తమ సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధింగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శుక్రవారం పెద్దమందడి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సహకారంతో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లల్ని ఆకర్షించే విధంగాతరగతి గదులకు కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో పెయింటింగ్ వేయించారు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గార్ల చేతుల మీదుగా పెయింటింగ్ వర్క్ ను పాఠశాల తరగతి గదులను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఎస్పీ కి విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. ఎస్పీ గారు విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారుఅనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులను శాలువాతో ఎస్పీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి విద్యాశాఖ అధికారి,మంజులత, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, ఏ సి టి ఓ ప్రసన్న రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు జీకే శ్రీనివాస్, రోజా రాణి, కిరణ్ కుమార్, సుచిత్ర, ఈశ్వర్, మధు, పాఠశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి..

**-శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ వెంకటయ్య పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ బహుకరించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సాంకేతిక సహకారంతోనే తెలుగు భాషాసాహిత్యాభివృద్ధి వేగవంతం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- తెలుగు భాషలో సాంకేతిక వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం సులభతరం అవుతుందని, దీనికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విస్తృతంగా కృషి చేస్తున్నాయని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నాడు సి.యస్.టి.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డి గూడెం వారు నిర్వహించిన 'తెలుగు సాహిత్యం -సాంకేతికత' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు అంతర్జాతీయ సదస్సులో అంతర్జాలం ద్వారా పాల్గొన్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రధాన ప్రసంగ%శీ% చేశారు. రెండు దశాబ్దాల క్రితం కంప్యూటర్, ఇంటర్నెట్లలో తెలుగు భాషా వినియోగం ఎంతో కష్టంగా ఉండేదనీ ప్రస్తుతం కంప్యూటర్ తెరపై తెలుగు కనిపించేలా నిపుణులు ఎంతో కృషి చేశారని, దీన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోగలిగితే తెలుగు భాషా సాహిత్యాలలోని అనేక విషయాలను ప్రపంచానికి శక్తివంతంగా తెలియజేయవచ్చునని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.

ఈ సదస్సులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, డా. పి విజయ కుమార్ సదస్సుకి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. డా. పి విజయ కుమార్ మాట్లాడుతూ వైజ్ఞానిక,శాస్త్ర,సాంకేతిక విషయాలను పొందుపరచడానికి అనువైన భాష తెలుగు భాష అనీ,విభిన్న ధోరణులను తనలో విలీనం చేసుకొని విరాణ్మూర్తి గా వర్ధిల్లే భాష తెలుగు భాష అని పేర్కొన్నారు. సాంకేతికత అందిపుచ్చుకుంటే తెలుగు భాష చిరంజీవిగా వర్ధిల్లుతుంది. తెలుగు భాషకు సాంకేతిక




సొబగులు అద్దితేనే యువతకు భవిత కూడా దేదీప్యమానంగా విరాజిల్లుతుందని స్పష్టం చేశారు. హెచ్ సియు, తెలుగు శాఖకు చెందిన మరొక అసోసియేట్ ప్రొఫెసర్ డా. భాశెట్టి లత మాట్లాడుతూ సాంకేతికత మనుషులని దగ్గర చేసే వారధికావాలనీ, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 కోట్లకు పైగా తెలుగు వారున్నారనీ, అలాంటప్పుడు తెలుగు గ్లోబల్ కావాలి. కళాశాల ప్రిన్సిపాల్ డా.యస్.ప్రసాద్ బాబు, ఆర్జేడీ డా.పి.వి.కృష్ణాజీ, మారిషస్ నుండి పద్మభూషణ్ అవార్డు గ్రహీత సంజీవ నరసింహ అప్పడు, మలేషియా నుండి కస్తూరి విజయం తెలుగు పబ్లిషర్, రచయిత పామిరెడ్డి సుధీర్ రెడ్డి, సింగపూర్ నుండి శ్రీమతి పద్మజానాయుడు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్వీ కృష్ణారావు, అక్కు తెలుగు శాఖ అధ్యక్షులు డా.టి.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డా.ఇళ్ళ రవి, ఐక్యూ ఏసి కన్వీనర్ డా.యం.మధు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువులు మన జీవితాలను తీర్చిదిద్దే శిల్పులు.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మిత్ర టీం కూకట్ పల్లి మండల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే పురస్కరించుకొని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను, కరస్పాండెంట్స్ ను సన్మానించే కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ,సురభి రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి గార్లతో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ. ఈరోజు కూకట్పల్లి వివేకానంద నగర్ డివిజన్ వి ఎన్ ఆర్ బ్యాంకిట్ హాల్ ,అయ్యప్ప స్వామి గుడి ప్రాంగణంలో కూకట్పల్లి పరిసర ప్రాంతాల ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ మరియు టీచర్స్ ను, టీచర్స్ డే ను పురస్కరించుకొని కొంతమంది ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతులు బహుకరించి, సన్మానించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితాలను తీర్చిదిద్దే శిల్పులు,వారు కేవలం చదువు మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని నేర్పిస్తారు,కన్నా తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోకూడదు విద్య నేర్పే గురువులు లేకపోతే మన జీవితం శూన్యం,వారు నేర్పిన చదువు వల్లనే ఈరోజు మనమంతా ఈ




స్థాయిలో కూర్చొని ఇక్కడ మాట్లాడుతున్నాము. విద్య బుద్ధిని ప్రసాదిస్తుంది, మంచి జీవితాన్ని అందిస్తుంది విద్య లేని వారు ఈ సమాజంలో ఎలా అవమానించబడుతున్నారో మనం నిత్యం చూస్తున్నాము కనుక ప్రతి మనిషికి విద్య అవసరం, అంతే ముఖ్యంగా గురువులను పూజించడం కూడా అంతే ముఖ్యమని తెలుపుతూ ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయురాలను సన్మానించారు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు రవీందర్రావు, అశోక్ ,నరేందర్, మల్లేష్ ,శ్రీశైలం, ఇంద్రసేనారెడ్డి, నాగరాజు, రమణ, వెంకటస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ







లోకేశ్వరం, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ దయానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను అడిగి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎప్పుడు ఇలాగే విద్యార్థులకు చదువుతో పాటు మంచి భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోలామన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# త్వరలో సిమెంట్ రోడ్డును వేస్తాం

**- జిహెచ్ఎంసి సర్కిల్- 13 ఈఈ లాల్ సింగ్...**

గండిపేట్, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న కాళిదాసుపుర లలితా నగర్ రోడ్డును త్వరలో నూతన రోడ్డు వేస్తామని జిహెచ్ఎంసి సర్కిల్-13 ఈఈ లాల్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఉదయం లంగర్ హౌస్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న నూతనంగా సిమెంటు రోడ్డును వేయాలని మున్ను మాహారాజ్, సదానంద్ ప్రసాద్ తివారి, రఘువీర్ ప్రసాద్ తివారి, సతీష్ ప్రసాద్ తివారి లు కోరారు. అయితే గత ఆరు నెలల క్రితం డ్రైనేజీ పనులు



చేపట్టడంతో రోడ్డు మొత్తం గుంతల మయామయ్యాయి అని దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఈఈ దృష్టికి తీసుకువెళ్లారు. జిహెచ్ఎంసి ఈఈ లాల్ సింగ్ స్పందించి, ఈ ప్రాంతంలోని త్వరలో నూతన రోడ్డును వేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

# ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ ఎంపీపీ

లోకేశ్వరం, సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కు నూతనంగా వచ్చిన ఎమ్మార్వో భోజన్నను శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మాజీ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు.



# దుబే కాలనీలో 'మన బస్తి బాట' 6వ రోజు కార్యక్రమం.

**-సమస్యలను నేరుగా పరిశీలించిన మారబోయిన రవి యాదవ్**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ దుబే కాలనీలో మన బస్తి బాట కార్యక్రమం యొక్క 6వ రోజు విజయవంతంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే దుబే కాలనీ చేరుకుని, ప్రజల చెప్పిన సమస్యలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు ...... తాగునీటి సరఫరా లోపం, వీధులు మరియు గల్లీలలో డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, అశుభ్రత మరియు రోడ్లపై చెత్త వ్యర్థాలు, దోమల వల్ల వచ్చే వ్యాధులు, మౌలిక సదుపాయాల అభావం లింగంపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది, ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను నెట్‌తో కప్పాలి, మున్సిపల్ అధీనంలోని పార్కుల శుభ్రపరిచే కార్యక్రమం పూర్తి కాకపోవడం, అభివృద్ధి పనులు ఖిలిపివేయబడడం. రవి యాదవ్ ప్రతిస్పందించిన రవి యాదవ్ మాట్లాడుతూ కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే ప్రజల అవసరాల పట్ల నిర్లక్ష్యం చూపించడం చాలా విచారకరమని, నేను ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సమస్యను ఎదుర్కొన్నా నేను



వెనుకాడననీ, ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా ప్రాథమిక విధి అని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం పని చేస్తూనే ఉంటానన్నారు. దుబే కాలనీ ప్రజల అవసరాలను త్వరితగతిన పరిష్కరిస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ, ప్రభాకర్ గౌడ్, వెంకటరెడ్డి, సోమనాథ్, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్, నవీన్ గౌడ్, సత్తి గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, రాంబాబు, స్వామి ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, రాజు గౌడ్, జంగాయ, బాలరాజు, శంకర్, మున్నా, కృష్ణ, ఇళ్ల మల్లేష్, శివాజీ, వెంకటేష్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# బాసర టెక్ ఫెస్ట్ ఏఐ ఇన్నోవేషన్లకు కొత్త ఊపు

(నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 నిజాం చెపుతాం ) రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ( ఆర్జీయూకేటీ ), బాసరలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ (ఈ-సెల్) ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నిపుణులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యేక సదస్సు జరిగింది. విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానం, సృజనాత్మకతను పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, కాకతీయ శాండ్‌బాక్స్ సహ-వ్యవస్థాపకుడు రాజు రెడ్డి, స్కౌట్ బెటర్ సహ-వ్యవస్థాపకుడు రక్షిత్ రెడ్డి, సైస్పేస్ సహ-వ్యవస్థాపకుడు సైకిరణ్ చందా, లార్వెన్ ఏఐ సహ-వ్యవస్థాపకురాలు వైఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సదస్సులో లార్వెన్ ఏఐ సహ-వ్యవస్థాపకుడిగా ఉన్న ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజుతో విద్యార్థులు ముఖాముఖి మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో ఏఐ పాత్ర, దాని అనువర్తనాలపై ప్రశ్నలు అడిగారు. కథాకథనం, నిర్మాణ సామర్థ్యం, కంటెంట్ డెలివరీలో ఏఐ ఎలా సహాయపడుతుందనే దానిపై దిల్ రాజు తన అభిప్రాయాలను పంచుకున్నారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. డీన్లు డాక్టర్ మహేష్, డాక్టర్ విఠల్, డాక్టర్ రాకేష్ రెడ్డి, సాంస్కృతిక శాఖ కన్వీనర్ డాక్టర్ కె. రాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సదస్సును ఈ-సెల్ బృందం సమర్థంగా నిర్వహించింది.



**ఆర్జీయూకేటీలో ఐఈఈఈ విద్యార్థి శాఖ ప్రారంభం....**



రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, బాసరలో ప్రతిష్టాత్మకమైన ఐఈఈఈ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్) విద్యార్థి శాఖను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈసీఈ విభాగంలో పరిశ్రమ నిపుణుల సమక్షంలో జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ యాక్టివిటీ చైర్‌పర్సన్ డాక్టర్ జీ. శ్రీలక్ష్మి, ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ రిప్రజెంటేటివ్ వివిన్, ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, సినీ నిర్మాత దిల్ రాజు, యువ పారిశ్రామికవేత్తలు రాజు రెడ్డి, వైఘా రెడ్డి, రక్షిత్ రెడ్డి, సాయి కిరణ్ చందా హాజరయ్యారు.డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ, సాంకేతికత, ఆవిష్కరణల అభివృద్ధిలో ఐఈఈఈ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సంస్థ గ్లోబల్ సొసైటీలు, సెక్షనల్ సొసైటీల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, సహకారాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. విద్యార్థులు ఐఈఈఈ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని, తమ సాంకేతిక నైపుణ్యాలను, వృత్తిపరమైన సంబంధాలను పెంచుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ బృందాన్ని వైస్ ఛాన్సలర్, డీన్లు, హెచ్‌ఓడీలు అభినందించారు. ఐఈఈఈ ఎస్‌బీ కౌన్సిలర్ డాక్టర్ నామాని రాకేష్, స్టూడెంట్ బ్రాంచ్ చైర్‌పర్సన్ జీ. వంశీ తమ ప్రసంగంలో భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. ఈ ప్రారంభోత్సవం విద్యార్థుల్లో పరిశోధన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతుంది.

# మంత్రి లక్ష్మణ్ ను కలిసిన నాయకులు

మాడ్గుల సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం): ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండి పెంటయ్య రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.



# మున్సిపాలిటీ ఆధ్వర్యంలోస్వచ్ఛత హీ సేవా కార్యక్రమం





హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ స్వచ్ఛందహీ సేవలో భాగంగా మన హుజూర్నగర్ నందు లింగగిరి , మేళ్ళచెరువు రోడ్డు జంక్షన్ దగ్గర (నయారా పెట్రోల్ బంక్ దగ్గర) స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలో భాగంగా రోడ్ సైడ్ డంప్ చేయబడిన చెత్తను శుభ్రం చేసి అట్టి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించి అట్టి పరిసర ప్రాంతాలు బ్లీచింగ్ చల్లడం జరిగినది అదే విధంగా నయారా పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న చెత్త కుండి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు చెత్తను మున్సిపల్ స్టాఫ్ అందరు స్వచ్ఛందంగా శ్రమదాన కార్యక్రమానికి నిర్వహించి శుభ్రం చేయుట జరిగినది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్ జూనియర్ అసిస్టెంట్ పద్మ వార్డు ఆఫీసర్ మమతా హరీష్ , నరసింహ కంప్యూటర్ ఆపరేటర్ సైదులు జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పోషణ అభియాన్ మహోత్సవాల

హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ పోస్ట్ అభినయ్ మహోత్సవాలు భాగంగా మూడవ రోజు హుజూర్నగర్ అంగన్వాడి కేంద్రంలు 6. 10. పరిధిలోని తండ్రులు మరియు సంరక్షకులకు అనుబంధ పోషకాహార తయారీ వంటకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ లిఖిత



హాజరై మాట్లాడుచూ పిల్లలకు ఫాస్ట్ ఫుడ్స్ జంక్ ఫుడ్స్ అందించవద్దని చక్కనైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆహార తయారీ విధానం పై కుటుంబంలో అందరికీ ప్రత్యేకంగా తండ్రులకు అవగాహన ఉండాలని ప్రత్యేక వంటకాల తయారీ విధానం పై తండ్రులకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ అంగన్వాడీ టీచర్స్ మీసాల నాగమణి గోవర్ధని తండ్రులు ప్రవీణ్ రవి తల్లులు వినీత మైసమ్మ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వాతావరణ మార్పుల ప్రభావంపై అవగాహన కలిగి ఉండాలి"

**- డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)వాతావరణ మార్పులపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్5 లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. క్లైమేట్ చేంజ్ క్యాంపెన్ లో భాగంగా యాదాద్రి భువనగిరి కేంద్రంలోని భువనగిరి ఎస్సీ గురుకుల పాఠశాల, కాలేజీలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఆక్షన్‌ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇర్ఫాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...చిన్నతనం నుండే ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహన కల్పించేందుకు తమ సంస్థ కృషి చేస్తున్నదని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నదని అన్నారు. శబ్ద మరియు వాయు కాలుష్యా నివారణతో పాటుగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు.ఇందుకోసం ప్రతీఒక్కరు మొక్కలను విరివిగా



పెంచాలని చెట్లను తొలగించవద్దని అడవులను పరోరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు కమ్యూనిటీ ట్రైనర్,హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ప్రిన్సిపాల్ వెంకన్న,వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ బాబు,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఆక్షన్‌ఎయిడ్ ఎల్ ఆర్ పి వాలింటర్లు చంద్రకళ, శోభారాణి,సుమారు మూడు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో గత 20 రోజుల క్రితం ఎల్బీనగర్, గరిడేపల్లి మండలం నందు దొంగతనం చేసుకొని మరలా అదే రోజు గోపాల గ్రామం నందు పరిధిలోని ఫిర్యాదు అయిన పేరూరి భాగ్యరాజు సన్నాఫ్ శ్రీనివాసు అను అతని ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు తన యొక్క ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని బంగారు మరియు వెండి వస్తువులను దొంగలించినారు, అట్టి విషయంలో హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 178/2025 నందు హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగా, అట్టి కేసు నందుఉదయం అందాజుగా 8 గంటల సమయంలో కోదాడ టౌన్ శివారు ప్రాంతంలో ఇద్దరు నేరస్తులను సంచరిస్తున్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి ఒక కారును సీజ్ చేయడం జరిగింది మరియు అట్టి ఇద్దరి వ్యక్తులను రిమాండ్ చేసి గౌరవ కోర్ట్ నందు హాజరపరచనైనది, అట్టి నేరస్థుల యొక్క వివరాలు 4వ నేరస్థుడు బులసార గంగా శివ సాయి యుగంధర్ సాయి సన్నాఫ్నాగేశ్వరరావు వయస్సు: 30




సంవత్సరాలు ఆరు ఓ దొండపాడు గ్రామం, శనివారపేట మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ మరియు 5వ ముద్దాయి మూసినదా గౌరీ మల్లేశ్వరి డి ఓవెంకటేష్ ప్రసాద్, వృత్తి: ఎల్.ఎల్.బివిద్యార్థి ఆరో బృందావనం కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ ఆంధ్ర ప్రదేశ్ లు అని తెలిసినది, ఇట్టి నేరంచేసిన మిగిలిన నేరస్థులని కూడా త్వరలో పట్టుబడి చేసి కేసు పూర్తి చేస్తాము అని బి.మోహన్ బాబు, ఎస్సైహుజుర్నగర్ తెలియపరిచినారు.

# నూతన మోటకొండూరు ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**- ప్రజలకు ప్రభుత్వానికి వారధి పత్రికలు**
**- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జర్నలిస్టుల కృషి**
**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

మోటకొండూరు:సెప్టెంబర్ 19(నిజం చెపుతాం)ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రికలేనని,నిజాయితీగా నిర్భయంతో విలేకరులు పనిచేసి సమాజంలోని కుల్లు కుతంత్రాలను వెలికి తీయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో నూతన మోటకొండూరు ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజంలో విలేకరులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో కాలం వెళ్ళదీస్తున్నారని,ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీలకతీతంగా కృషి చేయాలని అన్నారు.మోటకొండూరులో విలేకరులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్,ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు,జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్,సహాయ కార్యదర్శులు కోల పరుషరాములు,పుల్లె నరేష్ యాదవ్,కోషాదికారి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,వివిధ పార్టీల నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె,హిమబిందు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు శ్రీరంగాపూర్ ఎస్సైగా కె. హిమబిందు, పదవి బాధ్యతలు స్వీకరించారు.శ్రీరంగాపూర్ నూతన ఎస్సై, పదవి బాధ్యతలు స్వీకరించిన హిమబిందు శుక్రవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.హిమబిందు వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ 2వ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ శ్రీరంగాపూర్ కు బదిలీపై వచ్చారు. శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు.శాంతిభద్రతల పరిరక్షణకు శ్రీరంగాపూర్ మండల ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.



# యాదగిరిగుట్టలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

యాదగిరిగుట్ట,సెప్టెంబర్19(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట పట్టణం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవా పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వచ్ఛభారత్' నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి ఇక్కడికి వచ్చేటువంటి రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు టాయిలెట్లు కూడా నిరుపయోగంగా ఉన్నాయి పేరుకు యాదగిరిగుట్ట కానీ 24 గంటలు వైద్యం అందుబాటులో లేదని సాయంత్రం అయితే పట్టణంలో ఏ ఒక్కరికి జ్వరం వచ్చిన భువనగిరి వెళ్లాల్సిన పరిస్థితి కావున తక్షణం ఇక్కడ24 గంటలు అందుబాటులో ఉండే డాక్టర్లను ఏర్పాటు చేసి బెడ్ల సంఖ్యను



పెంచాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కలుపు మొక్కలు,చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల చంద్రమౌళి,నరేష్ , ప్రభాకర్ , సత్యనారాయణ ,ఆలేటి కర్ణ, సురేష్ ,లెంకలపల్లి శ్రీనివాస్ ,భువనగిరి శ్యాంసుందర్, బెలిదే అశోక్, రాజిరెడ్డి, శ్రీకాంత్,బుచ్చిబాబు, నరసింహ ,అజయ్ ,అనిల్ ,వెంకటేష్ ,చిన్న, శ్రావణ్, ప్రవీణ్ ,నరేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బండమీది మామిడి తండాలో వైద్య శిబిరం

**- డెంగ్యూ-ఎలేరియా టెస్టులు, మందుల పంపిణీ**
**- దోమల నివారణ చర్యలు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 19(నిజం న్యూస్)ఖానాపురం సబ్‌సెంటర్ పరిధిలోని బండమీది మామిడి తండాలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారికి ఆర్‌డీటీ (రాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్) ద్వారా డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేపట్టారు. అదేవిధంగా సాధారణ జ్వరం, జలుబు, దగ్గు, అలెర్జీతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు.గ్రామంలో దోమల ఉత్పత్తి నివారణ చర్యగా నిల్వ నీటిపై తిమోఫాస్ ద్రావణం స్ప్రే, ఇండ్లలో పైరిత్రం మందు పిచికారీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ"ప్రజలు తమ ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండనీయకుండా చూడాలి. ప్రతి వారం ఒక రోజు డ్రై డే పాటించాలి. దోమతెరలు, మెష్‌లు వాడుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా, చికున్‌గునియా వంటి వ్యాధుల



నుంచి రక్షణ పొందవచ్చు" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, పరోషిని సునీత, వైద్య సిబ్బంది భాస్కర్, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు విజయ, సబిత, దేవేంద్ర, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది అరెస్టు అప్రజాస్వామికం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 నిజం చెపుతాం న్యూస్శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని అక్కడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోనికి తీసుకోవడం అప్రజాస్వామిక చర్యని పోలీసుల చర్యను న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అలాగే నాగర్ కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్ ల సభ్యులైన సాయికుమార్, హనుమాన్ నాయక్ లపై ప్రతివాద కక్షిదారులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దీక్షను భగ్నం చేసి అతన్ని అదుపులోకి తీసుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ న్యాయపరమైన హక్కును సాధించుకొనుట



కొరకు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్షను భగ్నం చేయడం దారుణమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా మేలుకొని న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని డిమాండ్ చేశారు. తమ విధులు బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, సభ్యులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, కమతం నాగార్జున, కుక్కడపు సైదులు, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, పిడమర్తి చంద్రయ్య, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, శ్రీను నాయక్, శివ కృష్ణ, ఆదాం సాహెబ్, అడవి రాముడు, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, పసుపులేటి వీరు, రామినేని వెంకటేష్, మునగపాటి గోపీనాథ్, బుడిగ నరేష్, నాగపాష, గొల్ల గోపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి

**- గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 19(నిజం న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ పిలుపు మేరకు ఈరోజు నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారులి పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు.ప్రజలందరూ స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు.అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ గారు భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి



చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు."ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

జడ్చర్ల సెప్టెంబర్ 19, (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరగనున్న నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక నీ స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కి శుక్రవారం యువజన సంఘం సభ్యులు ఆహ్వానించారు



ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు గుండా నరేష్ కిరాణా మర్చంట్ అధ్యక్షులు కొత్ర మధు కౌన్సిలర్లు శ్యామ్ నాగరాజు మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు శివ్వ కిషోర్ జయప్రకాష్ లవ కుమార్ జనసేన పార్టీ అధ్యక్షులు అమరవాది ప్రభు మంచన గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మారపు డేవిడ్ రాజుకు ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ అవార్డు




తొర్రూరు సెప్టెంబర్ 19(నిజం చెప్పుతాం ) తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు డేవిడ్ రాజు ఇంటర్నేషనల్ గ్లోబల్ కీస్ అవార్డు అందుకున్నారు. గురువారం రాత్రి హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్లోబల్ పీస్ ఫౌండేషన్ , మోడ్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు డేవిడ్ రాజుకు ఎన్జీవో పీస్ అవార్డును అందజేశారు. తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన డేవిడ్ రాజు క్రైస్ట్ చర్చ్ గాస్పల్ పవర్ మినిస్ట్రీ సొసైటీని స్థాపించి ఈ సంస్థ ద్వారా అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున, ఆయన చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు గుర్తించి హైదరాబాద్ కు చెందిన గ్లోబల్ సేవ ఫౌండేషన్ , మోడ్ ఫౌండేషన్ వారు ఆయనను గ్లోబల్ పీస్ అవార్డు ఇంటర్నేషనల్ శాంతి అవార్డు పురస్కారానికి ఎంపిక చేశారు. అందజేశారు . సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదవిద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు కాపీలు అందచేయడమే కాకుండా, పేదలైన రోగులకు పండ్లు పంపిణీ, నిరుపేద మహిళలకు దుస్తులపంపిణీ , వికలాంగులకు ,అనాథ పిల్లలకు ఆర్థికసాయం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డేవిడ్ రాజును ఈ సంవత్సరం గ్లోబల్ పీస్ అవార్డు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా డేవిడ్రాజు మాట్లాడుతూ తాను తూర్పు ప్రాంతంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తించి గ్లోబల్ పీస్ సంస్థ తనను శాంతి అవార్డు పురస్కారం అందించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు స్ఫూర్తితో తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

# తొర్రూరు పట్టణ కేంద్రం బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 19(నిజం చెప్పుతాం) ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ సేవా పక్షం పేరు మీద పక్షం రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,దీనిలో భాగంగానే రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగింది అని తెలిపారు. నరేంద్ర మోడీ మొదటి సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రారంభించారని,ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా ధేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం తో పాటు స్వచ్ఛ భారత్ క్రింద చేపట్టిన పారిశుద్య చర్యల కారణంగా ధేశంలో అంటురోగాలు, విషజ్వరాలు వంటి అనేక సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు రక్షణ కవచం లా ఉపయోగపడుతుంది అని తెలిపారు. మోడీ పిలుపుమేరకు ప్రజలు స్వచ్ఛందంగా ఈ స్వచ్ఛ భారత్ లో పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ అంటువ్యాధులు, మలేరియా, టైఫాయిడ్, వంటి డయేరియా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది అని, దీనికి స్వచ్ఛ భారత్ నాంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు,గడల శేఖర్,ఆర్ .రాజ్ కు మార్,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,గంధం రాజు,జలగం రవి,నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్,సిహెచ్. విజయ్ కుమార్,తాటి జగదీష్,ధరావత్ తేజస్,కొంపెల్లి హరీష్,తూర్పాటి మోహీత్,సర్వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి ఒక వ్యక్తి మృతి. నలుగురికి గాయాలు



మిడ్జిల్ సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) ట్రాక్టర్ బోల్తా పడి ఒక వ్యక్తి మృతి నలుగురికి గాయాలు ఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది స్థానిక ఎస్సై ఎ. శ్రీకాంత్ కథనం ప్రకారం... వెల్దండ మండలం కోట్ర గ్రామానికి చెందిన దుద్దుకురి జంగయ్య (50) గత రెండు నెలల నుంచి మిడ్జిల్ లో సిమెంటు ఇటుకలు తయారీ పనులకు వెళ్తుండేవాడు. శుక్రవారం నాడు జంగయ్య మరియు నలుగురు కూలీలతో సిమెంట్ ఇటుకలను ఒక ట్రాక్టర్లో లోడ్ చేసుకొని మాదాయి పల్లి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాలీ బోల్తాపడగా జంగయ్య తలకి బలమైన రక్త గాయం అవడంతో అక్కడక్కడే మరణించినాడు. మిగతా నలుగురికి రక్త గాయాలు అయినాయి. మృతుడు కుమారుడు యొక్క ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన వారణాసి రాములు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# తోరూరు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ల వద్ద లబ్ధిదారుల బతుకమ్మ ఆట పాట

**- విజయదశమి కి గృహప్రవేశాలు**
**- ఇళ్ల పంపిణీ చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్**



తొర్రూరు టౌన్ సెప్టెంబర్19(నిజం చెప్పుతాం)మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణం గోపాల గిరి క్రాస్ రోడ్ లో నిర్మించిన డబల్ బెడ్ రూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం డబల్ బెడ్ రూమ్ ల వద్ద అర్హులైన పేద మహిళలందరూ బతకమ్మ ఆట ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకోబు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసామన్నారు. ఆయన అధికారుల్లో స్పందన లేకపోవడంతో అర్హులైన పేద మహిళలు డబల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ పండుగను చేస్తూ, పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈరోజు నుంచి తొమ్మిది రోజులు బతకమ్మ నిరసనలు తెలుపుతామని విజయదశమి దసరా పండుగ రోజు అర్హులైన పేదలతో గృహప్రవేశాలు చేస్తామని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, దొనక దరగయ్య, బొల్లం మమత, ధరావత్ యాకన్న, తిమ్మిటి రవి, ఎస్.కె అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, డబల్ బెడ్ రూమ్ అర్హులైన పేద లు శ్రీలత, శోభ, ఎస్ కే సెమినా, వరలక్ష్మి, ఎండి అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణ శ్రీ, యకమ్మ, గద్దల మంజుల, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నార.

# బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 19(నిజం చెప్పుతాం)బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. ఈనెల 21న (ఆదివారం) బతుకమ్మ పండుగ సందర్భంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. బతుకమ్మ ఆడే చెరువు పరిసరాలతో పాటు నిమజ్జన ప్రాంతాలవద్ద లైటింగ్, పారిశుద్య పనులు, తాగునీటి వసతి , మైదానాలను చదును చేయడం వంటి పనులు కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. తరతరాల తెలంగాణ జనజీవన సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగని, తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమ చిహ్నం బతుకమ్మ అని తెలిపారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో ఆటపాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ తొర్రూరు పట్టణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల సహకారం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, శానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్,వార్డు ఆఫీసర్ జలగం మీనేష్, స్థానికులు బెల్లంకొండ దేవేందర్, జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



జడ్చర్ల సెప్టెంబర్ 19 (నిజం చెప్పుతాం) భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవ పక్వాడ కార్యక్రమాల్లో భాగంగా, నేడు పట్టణంలోని కల్వకుర్తి రోడ్ లో ఉన్న శివాలయంలో "స్వచ్ఛ భారత్" కార్యక్రమం భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలోని ముఖ్యాంశాలు:స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువజనాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శివాలయం ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, స్వచ్ఛ భారత్ %-% శుభ్రమైన పట్టణం అనే సందేశాన్ని అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవ తత్వం, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం గురించి కార్యకర్తలు ప్రసంగించారు. సేవా పక్వాడ లో భాగంగా ఇప్పటికే రక్తదాన శిబిరం నిర్వహించి విజయవంతం చేశారు. రాబోయే రోజుల్లో వృక్షారోపణ, సామాజిక సేవా శిబిరాలు వంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ %-% సమృద్ధి భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎద్ల అమర్నాథ్ గౌడ్లి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, పట్టణ ఇంచార్జ్ బలవర్ధన్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మురళి కృష్ణ, ఎస్సీపట్టణ అధ్యక్షుడు జగదీష్,బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పిట్టల నరేష్ గుండప్ప గణేష్, మల్లేష్, నడిమింటి శ్రీను, విశ్వనాథ్,బొట్లు శ్రీను, శేఖర్ రెడ్డి, రవితేజ, కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండ మండలం లంబాడీ జేఏసీ కన్వీనర్ గా భూక్య వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నిక.





నెక్కొండ మండలం18 సెప్టెంబర్ 2025(నిజం చెప్పుతాం న్యూస్ ):నర్సంపేట నియోజకవర్గం లంబాడి మండల జేసీసీ కన్వీనర్ గా భూక్య వెంకన్న రాథోడ్, మరియు కో-కన్వీనర్ గా జాటోత్ అనిల్ కుమార్, బోడ శ్రీకాంత్ లకు కు మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్య నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల కన్వీనర్ భూక్య వెంకన్న రాథోడ్,లంబాడి కో కన్వీనర్ జాటోత్ అనిల్ నాయక్, బోడ శ్రీకాంత్ మాట్లాడుతూ, మండలం లోని లంబాడీ ల భాధ్యతలు మాకు అప్పగించినందుకు ప్రతి నెక్కొండ మండల గ్రామ ప్రజలకు ధన్యవాదము తెలుపుతు మన జాతి కోసం అన్ని విధములుగా పార్టీలకు అతీతంగా పని చేస్తామని కోరుతూ జై సేవాలాల్ నినాదం తో జరుగబోయే లంబాడీల ఐక్యత సమావేశానికి అందరు హాజరవ్వాలని ఈ ఎన్నికలో లకావత్ సురేష్, గుగులోత్ నరేష్(ఆర్ కే తండ),బిచ్చ నాయక్ (నెక్కొండ)వా%శీ% కుడోత్ సామ్య (ఉప్పు తండ), భూక్య వాలా నాయక్, తేజవత్ రవి, తేజవత్ దేవేందర్ భూక్య వీరన్న,బాలాజీ, లాలు, భూక్య హేమచందర్ నాయక్, జాటోత్ భిక్ష్య (టీ. కే తండ), తేజవత్ ప్రసాద్ నాయక్ (మడిపెల్లి), భూక్య ప్రతాప్ (ఇంద్య తండ),భూక్యా శరత్, గుగులోత్ భాస్కర్, బాలు(రేసులబోడు తండ), తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పొట్ట తిప్పలు- ఎస్ఎఫ్ఐ డిమాండ్





ఏటూర్ నాగారం సెప్టెంబర్ 19(నిజం న్యూస్) భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఎస్టి బాయ్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవితేజ హాజరై మాట్లాడుతూ గత పది రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ గిరిజన పాఠశాల హాస్టల్ లో విద్యార్థులకు వంట చేయడానికి వడ్డించడానికి వర్కర్స్ లేనటువంటి పరిస్థితి ఉంది విద్యార్థులే వంట వండుకోవడం హాస్టల్ రూమ్స్ వారే పరిశుభ్రంగా చేసుకోవడం అక్కడున్న వార్డెన్లు ప్రధానోపాధ్యాయులు ఏం చేస్తున్నారు వర్కర్స్ సమ్మెలో ఉన్నారు ఇప్పటికే విద్యార్థులకు మెనూ ప్రకారంగా మెస్ బిల్లులు విడుదల కాక విద్యార్థులు ఆహారం తినలేక ఇబ్బంది పడుతున్నారు సమయానికి చదువులకు క్లాసులకు దూరం అవుతున్నారని విద్యార్థులకు భోజనం పెట్టాలని అక్కడున్న వార్డెన్లు ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల సమస్యలపై ఈరోజు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పిఓ చిత్రమిశ్రా వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా హాస్టల్లో వర్కర్స్ ఎందుకు రావడం లేదని వర్కర్స్ అడిగినప్పుడు ఫిక్స్ వేతనాలు జీతాలు గత ఆరు నెలల నుండి ఇవ్వలేదు గెజిట్ ప్రకారంగా జీతాలు ఇవ్వడం లేదు మరణించిన కుటుంబాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని జీవో నెంబర్ 64 రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా చెప్పడం జరిగింది కాబట్టి ఈ సమస్యలపై మేము కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వర్కర్స్ సమస్యలు కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని పిఓ సమస్యలపై తెలియజేయడం జరిగింది ప్రభుత్వం స్పందించని యెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోమండల నాయకులు వంశీ అరవింద్ శ్రావణ్ సంతోష్ నర్సింగరావు డివైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లాజర్ 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ బదిలీ



ఏటూరు నాగారం సెప్టెంబర్ 19(నిజం న్యూస్)ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన్ను ములుగు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీవోగా) నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ములుగు హెడ్ క్వార్టర్స్ బదిలీ అయ్యారు. కాగా ప్రస్తుతం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఏటూరునాగారం సబ్ డివిజన్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు బదిలీపై ఆయన ములుగు వెళ్లనున్నారు.

# జానపద పాటను ఆవిష్కరించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల సెప్టెంబర్ 19 (నిజం చెప్పుతాం) మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి నివాసం.లోఎస్ ఆర్ ఎఫ్ క్రియేషన్ బ్యానర్ పై జడ్చర్ల ప్రాంతంకులి చెందిన వారు రూపొందించిన పదుప పిల్లో జానపద పాటలి ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో రచయిత బూర్గుపల్లి కృష్ణ యాదవ్,డైరెక్టర్ జహీర్,పాట ప్రొడ్యూసర్ షరీఫ్,హీరో రాకీ,హీరోయిన్ శైలు,మ్యూజిక్ ఏ బి డి,డిఓపి శంకర్,కొరియో గ్రాఫర్ రాకీ %ది% బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు